తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








శుక్రవారం డిసెంబర్ 12 2025 | సంపుటి :03 | సంచిక :162 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


## ‘డిసెంబరు 3న అనుకోని ఘటనలు’.. ఇండిగో బోర్డ్ ఛైర్మన్ ఏమన్నారంటే..!



2లో

## పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ గడువును పొడిగించిన ఈసీ



2లో

## అమిత్ షా ఆందోళనగా కనిపించారు: రాహుల్ గాంధీ



2లో

## మెస్సీ కార్యక్రమానికి రాహుల్, ప్రియాంక గాంధీని ఆహ్వానించా: సీఎం రేవంత్



%హైదరాబాద్: ‘మెస్సీ గోట్ ఇండియా టూర్’ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%=వఝుత్ష్ర =వఎఎఎ%) తెలిపారు. దిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. “ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. దిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచా” అని తెలిపారు.

ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.




# తెలంగాణ గ్రామపంచాయతీ ఎన్నికలు. తొలివిడతలో కాంగ్రెస్ హవా

**90శాతం సర్పంచ్ స్థానాల్లో పాగా**

**అత్యధిక సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్ మద్దతుదారులు**




: స్థానిక ఎన్నికల తొలి విడతలో కాంగ్రెస్ సత్తా చాటింది. అనేక గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాదించారు. దాదాపు 90శాతం స్థానాల్లో విజయ ఢంకా ఎగురేశారు. తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతుండగా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తమ హవాను చాటారు. మొత్తం 4,231 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరగ్గా, వెలువడుతున్న తొలి ఫలితాల్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇదిలా ఉండగా.. గురువారం సాయంత్రం సమయానికి వెలువడిన ఫలితాలు ఇలా ఉన్నాయి... కాంగ్రెస్: 1733, బీఆర్ఎస్ 721, బీజేపీ 133 ఇతరులు 311 స్థానాల్లో గెలుపొందారు.90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ నాయకులు దీనిని ప్రజాపాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదంగా అభివర్ణించారు. పంచాయతీ ఎన్నికలలో భాగంగా తొలి విడతపోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. తొలి విడతలో 3,834 సర్పంచ్, 27,628 వార్డ్ మెంబర్ స్థానాలకు పోలింగ్ జరిగింది. సాధారణ ఎన్నికలతో పోల్చితే సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్ల నుంచి భారీ స్పందన వచ్చింది. ఒక్కో జిల్లాల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ జరిగిన స్థానాలతో పాటు, ఎన్నికలు ఏకగ్రీవమైన ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే పైచేయిగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకగ్రీవమైన 45 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకంగా 32 స్థానాలను దక్కించుకుంది. నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 5, యాదాద్రి జిల్లాలో 10 ఏకగ్రీవ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయ డంకా మోగించారు. మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగ్గా, కౌంటింగ్ పక్రియ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. బ్యాలెట్ పత్రాల లెక్కింపు మ్యాన్యువల్‌గా జరుగుతున్నందున, మేజర్ గ్రామ పంచాయతీల్లో ఫలితాలు వెల్లడికావడానికి కొంత ఆలస్యం అవుతోంది. ఎంత ఆలస్యమైనా ఈరోజే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ ఎన్నికల్లో దాదాపు 79.15శాతం పోలింగ్ నమోదైంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవాలు నిర్వహించకుండా పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ దాదాపు ప్రశాంతంగా ముగిసింది.. క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు అధికారులు.. పోలింగ్ కేంద్రం ఆవరణలో మధ్యాహ్నం 1 గంటలోపు ఉన్న వారికి టోకెన్లు జారీ చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించారు.

వివరాలు 2 లో..

## సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనం: మహేశ్‌గౌడ్



హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. పంచాయతీ ఎన్నికల తొలి విడతలో.. కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందన్నారు. మొదటి విడత ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలుపొందడం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.

2లో

## ప్రజాసేవకు అంకితమైన నేత ప్రణబ్ ముఖర్జీ

### జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి



భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. దశాబ్దాల పాటు ప్రజాసేవకు అంకితమైన గొప్ప నాయకుడు ప్రణబ్ ముఖర్జీ.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ఢిల్లీలోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి.. ప్రణబ్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ప్రణబ్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ, అనిల్ కుమార్ యాదవ్, నాయకులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రాలో వరించిన సర్పంచి పదవి



2లో

## తెలంగాణలో బీసీ బిల్లుపై కేంద్రం స్పందించాలి: ఎంపీ చామల



దిల్లీ: తెలంగాణ ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని బీసీ బిల్లుకు మద్దతు తెలపాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి కేంద్రాన్ని కోరారు. లోక్‌సభ జీరో అవర్‌లో.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావించారు. “తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గం, అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. అనంతరం బీసీ బిల్లును ఆరు నెలల క్రితమే గవర్నర్ వద్దకు పంపినా.. ఇప్పటివరకు నిర్ణయం తీసుకోలేదు. ఓబీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉన్నారు.. వెంటనే జోక్యం చేసుకుని బీసీ రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించాలని కోరుతున్నా” అని ఎంపీ చామల తెలిపారు.

## భారత్‌తో రెండో టీ20.. దక్షిణాఫ్రికాదే విజయం



2లో

# సంపాదకీయం

## తిరోగమిస్తున్న భారత ప్రజాస్వామ్యం

నీవు 'దేశ్, కాల్, పత్ర' గురించి మాట్లాడుతున్నావు కదూ అని నా మిత్రుడు, భారత్ జోడో అభియాన్ జాతీయ కన్వీనర్ విజయ్ మహాజన్ వ్యాఖ్యానించారు. అవును, దేశ్ (నియోజకవర్గ సరిహద్దులు), కాల్ (ఎన్నికల సమయం), పత్ర (ఓటర్ల జాబితా) మార్చడం గురించి నేను మథనపడుతున్నాను. మన ఎన్నికల వ్యవస్థలో సంభవించనున్న మూడు పెనుమార్పులను సూచిస్తున్న విషయాలవి. మహాజన్‌తో జరిగిన మాటామంతీతో డీ%-లిమిటేషన్ (2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన), వన్ నేషన్, వన్ టైమ్ (ఒక దేశం, ఒక ఎన్నిక (పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ), ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్- సర్) మధ్య పరస్పర సంబంధమూ, అది జాతీయ అధికార పక్షానికి సమకూర్చే శాశ్వత నిర్మాణాత్మక ప్రయోజనం గురించి నాకు మరింత మెరుగైన అవగాహన ఏర్పడ్డది.

ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే మంగళవారం లోక్‌సభలో, బుధవారం రాజ్యసభలో 'ఎన్నికల సంస్కరణల'పై చర్చ జరిగింది. ఎన్నికల సంస్కరణ అనేది అందమైన భావన. అది గతించిన ఒక అమాయక కాలాన్ని గుర్తుచేస్తుంది. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికా రాన్ని అప్పగించిన నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లకు నచ్చజెప్పి, వారిని ఒప్పించడం సాధ్యమయ్యే నిష్కపటత్వం ఉన్న రోజులవి. అయితే యమునా నదిలో నాటికీ నేటికీ చాలా మురికినీరు ప్రవహించింది సుమా!

ఎన్నికల వ్యవస్థలో ఆవశ్యక మార్పుల విషయమై 'ఫస్ట్ పాస్ట్ ది పోస్ట్' పద్ధతి (ఓటర్లు ఒకే అభ్యర్థికి ఓటు వేసే బహుళ ఓటింగ్ వ్యవస్థ. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేత అవుతాడు) నుంచి దామాషా ప్రాతినిధ్యానికి మారే విషయమై చర్చించాం. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ తర్జన భర్జనలు పడ్డాం. చివరకు ఇప్పుడు ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత కనీసంగానైనా ఉండేలా తీసుకోవల్సిన జాగ్రత్తలు మొదలైన అంశాల గురించి తర్కిస్తున్నాం. నిజానికి ఎన్నికల 'సంస్కరణల' గురించి కాకుండా ప్రస్తుత పాలకుల విధానాల వల్ల ఎన్నికల వ్యవస్థలో సంభవిస్తోన్న వికృతాలను నిరోధించే విషయమై పార్లమెంటు చర్చించడం యుక్తంగా ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను.

ఎన్నికలలో అక్రమాలు సంభవించడమనేది భారత్‌కే పరిమితమైన పరిణామం కాదు. ఎన్నికల నిర్వహణా నియమాలను నిరంకుశ పాలకులు తమకు అనుకూలంగా మార్చుకోవడమనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్నది. ఇరవయో శతాబ్ది నియంతలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. అయితే 21వ శతాబ్ది నిరంకుశ పాలకుల పరిస్థితి వేరు. తమకు ప్రజల మద్దతు పూర్తిగా ఉన్నదని చూపాల్సిన అవసరం వీరికి ఉన్నది. కనుకనే ఎన్నికలను పూర్తిగా రద్దు చేయలేకపోతున్నారు. అలా అని ఎన్నికలు నిర్వహించి తమ అధికారానికి ప్రమాదాన్ని కొనితెచ్చుకోలేరు. అందుకే రెండు కుయుక్తులకు పాల్పడుతున్నారు. ఒకటి- ఎన్నికలు నిర్వహించే రాజ్యాంగ సంస్థను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారుబీ రెండోది రాజకీయ పోటీని యథాతథంగా ఉంచుతూ ఎన్నికల నియమాలు పూర్తిగా పాలకులకే అన్ని విధాలా అనుకూలంగా ఉండేలా చేస్తున్నారు. సమకాలీన ప్రపంచంలో హంగేరీ, తుర్కియే, వెనిజువెలా, ఈక్వెడార్, బొలీవియా, కెన్యా, థాయిలాండ్, మయన్మార్ మొదలైన దేశాల తులనాత్మక రాజకీయాల పరిశోధకులు నిగ్గుదేల్చిన 'దుర్వినియోగ రాజ్యాంగవాదం' (అబ్యూసివ్ కాన్స్టిట్యూషనలిజమ్ - ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకు, నిరంకుశ పాలనను నెలకొల్పేందుకు రాజ్యాంగ విధానాలను అనుసరించడం), 'నిరంకుశ చట్టబద్ధత' (ఆటోక్రాటిక్ లీగలిజం- అధికారాన్ని ఏకీకృతం చేసేందుకు, ప్రజాస్వామ్య సంప్రదాయాలకు స్వస్తిచెప్పేందుకు చట్టపరమైన పద్ధతులను ఉపయోగించడం), 'ఎలెక్టోరల్ టిల్టింగ్' (ఓటింగ్ చట్టాలను మార్చడం, మీడియా కథనాలను నియంత్రించడం తదితర చర్యల ద్వారా వ్యవస్థలను నిజమైన ప్రజాస్వామ్యం కంటే పోటీ నిరంకుశత్వం వైపు కదిలించడం) మొదలైన అప్రజాస్వామిక పాలనా రీతులకు ఉదాహరణలుగా ఉన్నాయి. గెలవడమే లక్ష్యంగా పెట్టుకున్న పాలకులు, అసమ పోటీ అవకాశాలను కల్పించేందుకు చట్టబద్ధమైన, పాలనా యంత్రాంగాలను ఉపయోగించుకుంటున్నారు. చట్టాలలోను, పాలనా సంస్థలలోను క్రమంగా తీసుకొచ్చిన మార్పులు భారత్‌లో పార్టీ- రాజ్య వ్యవస్థ ఏకీ భవనం (పార్టీ- స్టేట్ ఫ్యూజన్)ను ఎలా సృష్టించాయో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ న్యాయశాస్త్ర ఆచార్యుడు తరునాభ్ ఖైతాన్ తన పరిశోధనా పత్రం 'కిల్లింగ్ ఎ కాన్స్టిట్యూషన్ విత్ ఎ థౌజండ్ కట్స్'లో చూపారు.

ఈ విశ్లేషణను దేశ్, కాల్, పత్రకు పొడిగిద్దాం. బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఉన్నత బాధ్యతల్లో ఉన్న పెద్ద మనిషి ఒకరు 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల ప్రత్యక్ష ప్రసారాలను వీక్షిస్తూ సహజంగానే కలవరపడి ఉంటారు. తమ పార్టీ బలహీనతలు మూడింటిని ఆయన గుర్తించి ఉంటారు. దేశ్- తూర్పు తీరస్థ రాష్ట్రాలలో బీజేపీని వ్యతిరేకించిన ప్రాంతాలు ఉన్నాయిబీ కాల్- ఎన్నికల సమయాలు ఏటా బీజేపీ ఆధిపత్యానికి పరీక్ష పెడుతున్నాయిబీ పత్ర- సమాజంలో దిగువ స్థాయిలో ఉన్న కొన్ని వర్గాలు బీజేపీకి ఓటు వేసినప్పుడు కూడా ఆ పార్టీని విశ్వసించడం లేదు. ఈ బలహీనతలను అధిగమించేందుకు ఆయనకు ఒక ఆలోచన వచ్చి ఉంటుంది. అది- నియోజకవర్గాల పునర్విభజన, ఒక దేశం-ఒక ఎన్నిక, ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణల కలయిక.నియోజకవర్గాల పునర్విభజన (డీ-లిమిటేషన్) బీజేపీకి రెండు ప్రయోజనాలను సమకూరుస్తుంది. 2026 జనాభా లెక్కల ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో బీజేపీ ఓట్లు, సీట్ల పరంగా బలహీనంగా ఉన్న నియోజకవర్గాల సంఖ్యను తగ్గిస్తుంది. తద్వారా, ఆ పార్టీ తలపెట్టే రాజ్యాంగ సవరణలకు ప్రతికూలతనూ తగ్గిస్తుంది. బీజేపీ సాపేక్షంగా బలహీనంగా ఉన్న రాష్ట్రాలు (కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బెంగాల్, పంజాబ్) సీట్లను కోల్పోతాయి.

## సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనం: మహేశ్‌గౌడ్

మొదటి పేజీ తరువాయి

ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పార్టీ తరఫున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో, ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం-అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మహేశ్‌గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం, గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం అని వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని.. గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.

## భారత్‌తో రెండో టీ20.. దక్షిణాఫ్రికాదే విజయం

మొదటి పేజీ తరువాయి



కెప్టెన్, వైస్ కెప్టెన్ మరోసారి విఫలమైన వేళ.. దక్షిణాఫ్రికా చేతిలో టీమ్ఇండియాకు ఓటమి తప్పలేదు. తొలి మ్యాచ్‌లో ఎదురైన ఘోర పరాజయం నుంచి సఫారీ జట్టు పుంజుకొని విజయం సాధించింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్లూ 1-1తో సమంగా నిలిచాయి. మూడో టీ20 మ్యాచ్ ఆదివారం ధర్మశాల వేదికగా జరగనుంది. ముల్లన్‌పుర్ వేదికగా జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 51 పరుగుల తేడాతో భారత్‌పై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నాలుగు వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. ఓపెనర్ క్వింటన్ డికాక్ (90) అదరగొట్టాడు. అనంతరం లక్ష్య ఛేదనలో టీమ్ఇండియా 162 పరుగులకే ఆలౌటైంది. తిలక్ వర్మ (62) హాఫ్ సెంచరీ చేసినా.. ఆ పోరాటం సరిపోలేదు. జితేశ్ శర్మ (27), అక్షర్ పటేల్ (21), హార్దిక్ పాండ్య (20), అభిషేక్ శర్మ (17) మాత్రమే డబుల్ డిజిట్ స్కోరు చేశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా క్వింటన్ డికాక్ నిలిచాడు.

### ఆ ఇద్దరు మళ్లీ విఫలం

ప్రస్తుత సారథి సూర్యకుమార్ యాదవ్, డిప్యూటీ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మరోసారి బ్యాటింగ్‌లో చేతులెత్తేశారు. ఏమాత్రం ప్రభావం చూపించలేదు. తొలి మ్యాచ్‌లో మాదిరిగానే గిల్ మళ్లీ నిరాశపరిచాడు. ఈసారి తొలి బంతికే డకౌట్‌గా పెవిలియన్‌కు చేరాడు. ఇక బ్యాటింగ్ ఆర్డర్ మారిన సూర్యకుమార్ (4) కూడా విఫలం కావడం అభిమానులను బాధించింది. వన్‌డౌన్‌లో వచ్చిన అక్షర్ పటేల్ అనుకున్నంత వేగంగా పరుగులు రాబట్టలేకపోయాడు. తిలక్ వర్మ, హార్దిక్, జితేశ్ కాస్త దూకుడుగా ఆడటంతో భారత్ కనీసం ఈ మాత్రం (162 రన్స్) స్కోరునైనా చేయగలిగింది. శివమ్ ఎనిమిదో బ్యాటర్‌గా వచ్చిన దూబె (1) ప్రభావం చూపించలేదు. దక్షిణాఫ్రికా బౌలర్లలో బార్ట్‌మన్ 4, ఎంగిడి 2, యాన్సెన్ 2, సిపామ్లా 2 వికెట్లు పడగొట్టారు.

### డికాక్ దూకుడు..

దక్షిణాఫ్రికా ఓపెనర్ డికాక్ ఈ మ్యాచ్‌లో మాత్రం భారత బౌలర్లకు పెద్దగా అవకాశాలు ఇవ్వలేదు. బుమ్రా (0/45), అర్ష్‌దీప్ (0/54) బౌలింగ్‌లో డికాక్ దూకుడుగా ఆడాడు. టాప్ పేసర్లకు కనీసం ఒక్క వికెట్ కూడా దక్కకపోవడం గమనార్హం. పవర్ ప్లేలో రీజా హెండ్రిక్స్ (8)ను ఔట్ చేసిన వరుణ్ చక్రవర్తి భారత్‌కు తొలి బ్రేక్ అందించాడు. కానీ, కెప్టెన్ మార్క్రమ్‌తో కలిసి డికాక్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 83 పరుగులు జోడించారు. సెంచరీకి చేరువగా వచ్చిన డికాక్ రనౌట్ రూపంలో ఔటయ్యాడు. మార్క్రమ్‌ను వరుణ్ ఔట్ చేయగా.. డేవాల్డ్ బ్రెవిస్ (14)ను అక్షర్ పెవిలియన్‌కు చేర్చారు. కానీ, ఆఖర్లో ఫెర్రీరా (30లి), డేవిడ్ మిల్లర్ (20లి) వేగంగా పరుగులు రాబట్టారు. దీంతో దక్షిణాఫ్రికా 200ం స్కోరు దాటేసింది. టీమ్ఇండియా బౌలర్లలో వరుణ్ 2, అక్షర్ పటేల్ ఒక వికెట్ తీశారు.

## తొలివిడతలో కాంగ్రెస్ హవా

మొదటి పేజీ తరువాయి

పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బ్యాక్స్ లను సీల్ చేశారు.. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ పక్రియ ప్రారంభం అయ్యింది. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు చేపట్టారు.. సర్పంచ్, వార్డు మెంబర్ల బ్యాలెట్ పత్రాలు వేరు చేసి, కట్టలు కట్టే పక్రియ కొనసాగించారు.. అత్యధికంగా యాదాద్రి జిల్లాలో 87.93 శాతం పోలింగ్. మెదక్ జిల్లాలో 86 శాతం పోలింగ్ నమోదు. వరంగల్ జిల్లాలో 81.2 శాతం పోలింగ్ నమోదు. ములుగు జిల్లాలో 73.57 శాతం, హన్మకొండలో 75.6 శాతం, జనగాంలో 71.96 శాతం పోలింగ్ నమోదు. సూర్యాపేట జిల్లాలో 87.77 శాతం పోలింగ్ నమోదు. నల్గొండ జిల్లాలో 81.63 శాతం పోలింగ్ నమోదు. నిర్మల్ జిల్లాలో 79.81 శాతం పోలింగ్ నమోదు. ఆదిలాబాద్‌లో 69.10 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మంచిర్యాల జిల్లాలో 77.34 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. వరంగల్ జిల్లాలో 81.2? ఓటింగ్ నమోదు.. 1గంటకు పోలింగ్ కేంద్రాల ప్రధాన గేట్లకు తాళాలు.. పోలింగ్ బూత్ ల వద్ద బారులు తీరిన ఓటర్లు.. ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా మధ్యాహ్నం 1గంట వరకు 84.2 శాతం పోలింగ్ నమోదు.. 10 నుంచి 12 శాతం ఓటర్లు క్యూ లైనల్లోనే.. 1గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.. భద్రాచలం, సారపాక మేజర్ పంచాయతీలో ఇంకా బారులు తీరిన ఓటర్లు.. గేట్లు వేసి లోపల ఉన్న వారికి ఓటింగ్‌కు అవకాశం ఇచ్చారు. ఖమ్మం జిల్లా మంచుకొండ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏసీపీ రమణమూర్తిని పోలింగ్ ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు.

సిద్దిపేట జిల్లా ములుగు (మం) బహిలంపూర్ గ్రామంలో పోలీసులకు, గ్రామస్థుల మధ్య వాగ్వాదం.. జరిగింది. పోలింగ్ కేంద్రం వద్దకి గుంపులు గుంపులుగా రావొద్దన్న పోలీసులు.. ప్రశాంతంగా నడుస్తున్న పోలింగ్ సరళిని పోలీసులు చెడగొడుతున్నారని గ్రామస్థుల ఆగ్రహం. వ్యక్తం చేశారు.

పెద్దపల్లి జిల్లా మంథని మండలం తోటగోపాయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మదరవేన పర్వతాలు యాదవ్ ను మంథని సీఐ రాజు ఇంటి లోపల నుంచి బయటకు ఈడ్చుకుంటూ వచ్చి లాఠీతో తీవ్రంగా దాడి చేసినట్లు గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా బాధితుడు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ తాను నిన్న రాత్రి మంథని నుంచి ఇంటికి వస్తుండగా లక్కేపూర్ గ్రామానికి చెందిన కొంతమంది తన ద్విచక్ర వాహనానికి అడ్డు వచ్చి నాతో గోడవ పడి దాడి చేశారని తెలిపారు. తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో రుద్రంగి మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.. ప్రజల స్పందన చూస్తే మొదటి విడత జరుగుతున్న ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారన్న ధీమా.. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాం.. పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది.. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మెట్ పై హరీష్ రావు కేటీఆర్ తెలంగాణకు పేరు వస్తే ఎందుకు ఇంత కడుపు మంట.. తెలంగాణ సబ్బండ వర్గాలు అభివృద్ధి కోరుకుంటే, దుబాయ్ వాట్సప్ గ్రూపుల ద్వారా విష ప్రచారం చేయడం, ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరైనది కాదన్నారు.

శంషాబాద్‌లో బ్యాలెట్ పత్రాన్న చింపేసిన వ్యక్తిపై కేసు నమోదు అయ్యింది. శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ పరిధిలోని బురుజు గడ్డ తండాలో పోలింగ్ కేంద్రంలో ఉదయం ఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తి బ్యాలెట్ పత్రాన్ని చించి వేశారు. ఈ ఘటనలో ఎలక్షన్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామంలో ఎన్నికల సరళిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణం లో తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని అన్నారు. ఐఐటీ గౌహతిలో థర్డ్ ఇయర్ చదువుతున్న అశ్విత.. ఓటు వేయడానికి ఐఐటీ గౌహతి నుంచి కంది గ్రామానికి వచ్చి ఓటు వేసింది.తొలి విడత పంచాయతీ ఎన్నికలు వేములవాడ నియోజకవర్గంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వేములవాడ అర్బన్ మండలం అనుపురంలో తన తల్లిని గెలిపించాలని ఓటర్లను వేడుకుంటున్న యువతి పలువురిని ఆకర్షిస్తుంది. మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ ప్రస్తుతం ఊపందుకుంది. అనుపురం గ్రామంలో ఎస్సీ మహిళ స్థానానికి ముగ్గురి మధ్యలో తీవ్ర పోటీ ఉంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి బారులు తీరారు. గజ్వేల్ మండలం అక్కారంలో ప్రలోభాల పర్వం.. కారులో తరలిస్తున్న రూ. 2.25 లక్షలు పట్టుకున్న పోలీసులు.. జగదేవ్ పూర్ సర్పంచ్ అభ్యర్థి డబ్బుగా పోలీసుల అనుమానం.. జనకం పెట్ గ్రామాంలో పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించిన కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి.. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుంది.. ఒంటి గంటగంటకు క్యూలైన్లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తాం.. అన్నారు.

## అమిత్ షా ఆందోళనగా కనిపించారు: రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నిన్న కంగారుగా కనిపించారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు . ఆయన వాడిన భాష కూడా సరిగా లేదని విమర్శించారు. ఎన్నికల సంస్కరణలపై బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చలో అమిత్ షా మాట్లాడిన సంగతి తెలిసిందే. ఆ ప్రసంగాన్ని ఉద్దేశించే గురువారం రాహుల్ మీడియాతో మాట్లాడారు.

"నిన్న అమిత్‌షాజీ ఆందోళనగా కనిపించారు. ఆయన వాడిన భాష కూడా సరిగా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకు కూడా నేరుగా సమాధానం చెప్పలేదు. అలాగే వేటికీ ఆధారం చూపించలేదు. మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలన్నింటిని పార్లమెంట్‌లో చర్చిద్దామని ఆయనకు సవాలు విసిరాను. కానీ ఆయన నుంచి ఎలాంటి సమాధానం రాలేదు" అని రాహుల్ అన్నారు. బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చలో అమిత్ షా 90 నిమిషాల పాటు మాట్లాడారు. విపక్షనేత రాహుల్‌గాంధీ చేస్తున్న ఆరోపణల్ని తోసిపుచ్చారు. ఓటు చోరీకి పాల్పడిన పార్టీ కాంగ్రెస్ అని, ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమికి కారణం నాయకత్వ లోపమేనని దుయ్యబట్టారు. చరిత్ర గురించి తాము మాట్లాడితే కాంగ్రెస్‌కి కోపం వచ్చేస్తుందని, చరిత్రే లేకుండా ఏ సమాజమైనా ఎలా ముందుకువెళ్తుందని ప్రశ్నించారు.

**రాహుల్ హిట్ అండ్ రన్ ఫార్ములా..**

పార్లమెంట్‌లో ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాట్లాడుతున్నప్పుడల్లా రాహుల్ బయటకు వెళ్లిపోతారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ విమర్శించారు. రాహుల్ గాంధీ హిట్ అండ్ రన్ ఫార్ములాను అనుసరిస్తున్నారని, ఇదేనా ఆయన దృష్టిలో ప్రజాస్వామ్యమంటే..? అని ప్రశ్నించారు. భవిష్యత్తులో అయినా ఆయన ఆ అలవాటును మానేస్తారని అనుకుంటున్నానని చెప్పారు.

## పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ గడువును పొడిగించిన ఈసీ

మొదటి పేజీ తరువాయి

తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఎన్నికల సంఘం తాజా అప్‌డేట్ ఇచ్చింది. వీటిలో తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ గడువును పొడిగించింది. పశ్చిమబెంగాల్, రాజస్థాన్, లక్షద్వీప్, గోవాల్లో మాత్రం ఈ గడువు నేటితో ముగిసింది.

తమిళనాడు, గుజరాత్‌లలో డిసెంబర్ 14వరకు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులకు డిసెంబర్ 18వరకు, ఉత్తర్ ప్రదేశ్‌లో డిసెంబర్ 26 వరకు గడువు పెంచుతున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. వీటికి అనుగుణంగా సవరణ జాబితా ప్రచురణ తేదీలు కూడా మార్చినట్లు తెలిపింది.

## 'డిసెంబరు 3న అనుకోని ఘటనలు'.. ఇండిగో బోర్డ్ ఛైర్మన్ ఏమన్నారంటే..!

మొదటి పేజీ తరువాయి

ఇండిగో సర్వీసుల అంతరాయంపై సంస్థ 'బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్' ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా స్పందించారు. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ప్రతి అంశాన్నీ పరిశీలిస్తామని ఓ వీడియో ప్రకటనలో తెలిపారు."డిసెంబర్ 3న ఊహించని వరుస ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇవి కాస్త పెద్దఎత్తున విమానాల రద్దుకు దారితీశాయి. వేలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. ఇది ఎంత బాధ కలిగించిందో తెలుసు. మమ్మల్ని క్షమించండి. మీ అంచనాలను అందుకోలేకపోయాం. జరిగిన దానికి చింతిస్తున్నాం. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా దిద్దుబాటు చర్యలు తీసుకుంటాం. దీని కోసం మేనేజ్‌మెంట్‌తో కలిసి పనిచేసేందుకు, సమస్య మూలాలను గుర్తించేందుకు బయటి నుంచి సాంకేతిక నిపుణులను చేర్చుకోవాలని బోర్డు నిర్ణయించింది" అని మెహతా తెలిపారు."గత వారం రోజులుగా ఇండిగో (%×అ౦అస్త్రశీ%)పై అనేక విమర్శలు వస్తున్నాయి. కొన్ని న్యాయంగా ఉన్నాయి.. మరికొన్ని లేవు. మా ప్రయాణికులకు, ప్రభుత్వానికి, భాగస్వామ్య పక్షాలకు, ఉద్యోగులకు సమాధానం చెప్పాల్సి ఉంది. ఏం తప్పు జరిగిందో ప్రతి కోణం నుంచి క్షుణ్ణంగా పరిశీలిస్తాం. దాని నుంచి పాఠాలు నేర్చుకుంటాం" అని చెప్పారు.

గత వారం నుంచి ఇండిగో కార్యకలాపాల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిన విషయం తెలిసిందే. వేలాది విమానాలు రద్దయ్యాయి. బుధవారం సైతం 220 విమానాలు రద్దయ్యాయి. అయితే.. పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్నట్లు సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు.. సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు ఎనిమిది మంది సభ్యులతో డీజీసీఏ ఓ బృందాన్ని ఏర్పాటు చేసింది. అదేవిధంగా సంస్థ సీఈవోను ఈ నెల 11న తమ ముందు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసింది.

## లక్కీడ్రాలో వరించిన సర్పంచి పదవి

మొదటి పేజీ తరువాయి



ఇచ్చోడ: ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ధాబ-బి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నిక ఆసక్తికరంగా మారింది. ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు రావడంతో లక్కీ డ్రా ద్వారా విజేతను ప్రకటించారు. ధాబ-బి సర్పంచి ఎన్నికల్లో పోటీ చేసిన నర్వాటే ఈశ్వర్, మానె రామేశ్వర్లకు చెరో 176 ఓట్లు వచ్చాయి. ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు రావటంతో గ్రామంలో ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది. దీంతో ఎన్నికల అధికారులు లక్కీ డ్రా నిర్వహించగా.. నర్వాటే ఈశ్వర్ గెలుపొందారు.

ఉప సర్పంచి పదవికి లక్కీ డ్రా

మామడ: నిర్మల్ జిల్లా మామడ మండలంలోని పొన్కల్ గ్రామపంచాయతీ ఉపసర్పంచి ఎన్నిక ఆసక్తికరంగా జరిగింది. అక్కడ 13 వార్డులు ఉండగా ఇద్దరు సభ్యులు ఉపసర్పంచి పదవికి పోటీపడ్డారు. సుధాకర్‌రెడ్డి, రాజారెడ్డి అనే వ్యక్తులు పోటీ పడగా ఇద్దరికి ఆరుగురు సభ్యుల చొప్పున మద్దతు లభించింది. మరో వార్డు సభ్యుడు తాను ఎవరి వైపు మొగ్గుచూపలేదు. దీంతో లక్కీ డ్రా నిర్వహించగా.. రాజారెడ్డి విజయం సాధించారు.

# మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతం

■ ఓటమిని భరించ లేక మహిళ అభ్యర్థి లక్ష్మి ఆత్మహత్యకు ప్రయత్నం.

**తెలుగు వెలుగు (వికారాబాద్ డిసెంబర్ - 11)**
సర్పంచుల మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు. జిల్లా కలెక్టర్, అబ్జర్వర్ ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ .
గురు వారము సమావేశం హాలు నందు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రెండవ విడత ఎన్నికలకు సంబంధించి మూడవ ర్యాండమైజేషన్ ద్వార పోలింగ్ సిబ్బందిని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ యాస్మిన్ బాష సమక్షంలో నిర్వహించారు.
సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. రెండవ విడత 7 మండలాలకు సంబందించి 175 గ్రామా పంచాయతీలకు గాను 16



గ్రామా పంచాయతీలు ఏకగ్రీవం కాగ , మిగతా 159 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించబడతాయని,, వార్డ్స్ 1520 లకు గాను 122 వర్డ్స్ ఏకగ్రీవం అయ్యాయని, 1398 వార్డ్స్ కు ఎన్నికలు నిర్వహించ బడతాయని తెలిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు1701 , ఓ.పీ.ఓ 2127 , టూ మెంబర్ టీం 1072, త్రి మెంబర్ టీం 298, ఫోర్ మెంబర్ టీం 28 లను మొత్తం 1398 సిబ్బంది ని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.
ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ సుధీర్, డీపీఓ జయసుధ, నోడల్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. మొదటి విడత ప్రశాంతగా ముగిశాయని, రెండవ విడతలో కూడ అన్నిజాగ్రతల్తో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.

### ఓటమిని తట్టుకోలేక సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్యాయత్నం...

కొండగల్ మండలం ఖాజాహైమద్‌పల్లిలో ఎన్నికల ఫలితాల్లో ఓటమిని తట్టుకోలేక లక్ష్మి అనే సర్పంచ్ అభ్యర్థి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో తీవ్ర అస్వస్థతకు గురైన ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీస్ పీకేట్ ఏర్పాటు చేశారు.

# 27 వ త్యాగరాజ ఆరాధోనోత్సవ సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ






- 2 నుండి 9 వరకు వైభవోపేతంగా త్యాగరాజు ఆరాధనోత్సవాలు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
అనపర్తి శ్రీ శారద సంగీత కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27 వ త్యాగరాజ ఆరాధోనోత్సవ సాంస్కృతిక సమ్మేళన కరపత్రం సమితి అధ్యక్షులు తమలంపూడి ఆదిరెడ్డి ఆవిష్కరించారు.వచ్చే జనవరి 2 నుండి 9 వరకు అత్యంత వైభవంగా అనపర్తి టిటిడి కళ్యాణ మండపం లో నిర్వహించనున్నట్టు సమితి ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి రెడ్డి (మురళి) చెప్పారు. జనవరి 2 న సాయంత్రం 6 గంటల కు గాన సరస్వతి విదుషి వి ఎల్ సరస్వతి విశ్వనాథ్(రాజమహేంద్రవరం)"గాత్ర సంగీత కచేరి",3 న పురాణం విజయలక్ష్మి(రాజమహేంద్రవరం) "భక్త మార్కండేయ" హరికథ,4 ఉమా రామలింగేశ్వర వేద శాస్త్ర పరిషత్ 33 వ వార్షికోత్సవం(ప్రముఖ వేద పండితుల "వేద గోష్టి" (మధ్యాహ్నం రెండు గంటలకు)4,5 వ తేదీ 6 గంటలకు బ్రహ్మశ్రీ ప శర్లపాటి శ్రీనివాస బంగారు శర్మ "ఆధ్యాత్మిక ప్రవచనం",6 న బ్రహ్మశ్రీ మనోహర్ దాస్ ఆధ్యాత్మిక ప్రవచనం "నిత్య జీవితంలో భగవద్గీత-ఆచరణ"(6 గంటలకు),7 సాయింత్రం 5 గంటలకు విద్వాన్ సిహెచ్ శేషగిరి రావు సోదరుల "నాద స్వర వాద్య కచేరి",6 గంటలకు బ్రహ్మశ్రీ కోట వేంకట నరసింహం ఆధ్యాత్మిక ప్రవచనం "దేవి వైభవం",8 న కళా రత్న విద్వాన్ మల్లాది సూరిబాబు బృందం "గాత్ర సంగీత కచేరి"చివరి రోజు 9 వ తేదీ 6 గంటలకు శాస్త్రీయ కూచిపూడి,భరత నాట్య నృత్య ప్రదర్శనలు నాట్యచార్య డాక్టర్ వసంత కిరణ్,శిష్య బృందం (బెంగళూరు)తో నిర్వహించడం జరుగుతుందని సమితి కార్యదర్శి కొవ్వూరి రఘునాథ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి,మారెళ్ళ శ్రీ కృష్ణ ఫణీంద్ర, కోశాధికారి నల్లమిల్లి మునీశ్వర రెడ్డి,కొవ్వూరి వెంకట రెడ్డి,పాలి ఆంజనేయులు,బివివి రమణ, కర్రి శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, నల్లమిల్లి తాతా రెడ్డి, సత్తి రామారెడ్డి, కర్రి రామారెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి, చీకట్ల కృష్ణమూర్తి,కర్రి అశోక చక్రవర్తి తదితరులు ఉన్నారు.

# పదేళ్లు ఊరి కోసం పని చేశా...

- గ్రామంలో ప్రతి సమస్యకి పరిష్కారం నాకు తెలుసు.
- పనోడిగా పని చేసే అధికారం లేక పని చేయలేకపోయాను.
- ఇప్పుడు సేవ చేసే అవకాశం మరియు అధికారం ఇవ్వండి.
- 24 గంటలు మీతోనే ఉంట.
- సంకెపల్లి కత్తెర గుర్తు అభ్యర్థి వెన్నెల ఎల్లయ్య.





**శంకర్ పల్లి డిసెంబర్ 11 తెలుగు వెలుగు**
మొదటి విడత సర్పంచ్ ఎన్నికలు ముగియడంతో రెండో విడత ఎన్నికల ప్రచారం జోరందుకుంది. శంకర్పల్లి మండలం సంకేపల్లి గ్రామంలో ప్రచారం జోరుగా సాగుతుంది సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నెల ఎల్లయ్య ప్రచారంలో దూసుకుపోతున్నాడు. ఎన్నికల సంఘం తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి అని కోరుకుంటున్నారు. గ్రామ కార్యదర్శిగా 10 సంవత్సరాలు పనిచేశాను అని గ్రామంలో చాలా సమస్యలు ఉన్నప్పటికీ సమస్యల పరిష్కారానికి పై అధికారులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా.... నా మీద ఒత్తిడి పెంచి నాతో కావాలనే కొంత మందిని ఇబ్బంది పెట్టించినా...నా గ్రామం అనే ఉద్దేశంతో చిన్న ఉద్యోగంలో ఉన్నా సరే నా వంతుగా సమస్యల పరిష్కారానికి కృషి చేసాను అని అన్నారు.అదే అధికారం మీరు నాకు ఇస్తే ఎవరికి తలవంచకుండా ఊరి సమస్యలు తీర్చి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాను అని, ఎల్లవేళలా గ్రామంలో ఉండి ప్రజలందరికీ అందుబాటులో ఉంటాను అని అన్నారు. ఆదివారం రోజు జరిగే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తు కి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి అని కోరుకుంటున్నాను అని అన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో పార్టీ గెలుపు గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ మరింత పెరుగుతోందని టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని 15 డివిజన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రేటర్ పరిధిలోని డివిజన్ల పునర్విభజన నేపథ్యంలో వాటి పేర్ల మార్పుపై నైసర్గిగా స్వరూప%శీ% మార్పుపై అయన కూకట్పల్లి నియోజవర్గ పార్టీ కార్యాలయం హేమదుర్గా భవన్లో బ్లాక్ డివిజన్ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ మహిళా విభాగం నాయకురాళ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆయా డివిజన్లో పార్టీ నాయకుల అభిప్రాయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. కాగా డివిజన్ పేర్లను నైసర్గిక స్వరూపాన్ని మార్చాల్సిన అవసరం లేదన్న అభిప్రాయం మెజార్టీ నాయకుల నుండి వెలువడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలకు మేలు జరిగేలా విద్యా వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పాలన పరుగులు పెడుతుంది అన్నారు. డివిజన్ల గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు ఈరోజు నుంచే పని ప్రారంభించాలని రమేష్ సూచించారు. నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, , డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వివేకానంద నగర్ లో శ్రీ కంచి బనారస్ సిల్క్స్ నూతన టెక్స్టైల్ షోరూం ప్రారంభం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానంద నగర్లో శ్రీ కంచి బనారస్ సిల్క్స్ వారి నూతన టెక్స్టైల్ షాప్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు చేతుల మీదుగా గురువారం ఘనంగా ప్రారంభించారు.ప్రోప్రైటర్ రవికుమార్ ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాజేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి నూతన బనారస్, సిల్క్ శారీలో సాంప్రదాయ పద్దతిలో షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా రవికుమార్ కుటుంబ సభ్యులు ముఖ్యఅతిథి వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా ఆహ్వానించి సన్మానించారు.
అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ వ్యాపారం నిర్వహణలో కాలనీలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కస్టమర్లకు ఉత్తమ నాణ్యత కలిగిన చీరలు, బట్టలు అందించి మంచి పేరు సంపాదించుకోవాలని, వృద్ధి సాధించాలని సూచించారు.



## కాశీ విశ్వేశ్వర సహిత శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆలయ నిర్మాణానికి విరాళం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లి వివేకానంద నగర్ అయ్యప్ప స్వామి దేవస్థాన ప్రాంగణంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆలయ నిర్మాణానికి వివేకానంద నగర్‌లోని మన హాస్పిటల్ డైరెక్టర్ రామకృష్ణ రెడ్డి రెండు లక్షల రూపాయలు విరాళంగా చెక్కును ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావుకి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి శ్రీ రామకృష్ణ రెడ్డి చేసిన ఈ మానవతా సేవ ప్రశంసనీయం అన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే ఈ సేవాభావం మరింత మందికి ప్రేరణ కలిగించాలని ఆకాంక్షించారు. అలాగే రామకృష్ణ రెడ్డి కుటుంబంపై ఈశ్వరుని కృప ఎల్లప్పుడూ ఉండాలని రాజేశ్వరరావు ఆశీర్వదించారు.

## మూసాపేట్ ఇందిరా నగర్‌లో నరసింహ గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సభాపతి పవన్ కుమార్ కరకములములచే అద్భుతమైన భక్తి వాతావరణంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజ మహోత్సవంలో నరసింహ ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొనీ అయ్యప్ప స్వామి దివ్యదర్శనాన్ని గావించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మన సమాజంలో ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక చైతన్యంతో అయ్యప్ప స్వామి మలదరించడం ఎంతో పుణ్యకార్యమని, పవిత్ర అనుభూతినీ కలిగిస్తుందనీ తెలియజేస్తూ ఇలాంటి మహోత్సవాలు భక్తులను ఒక్క చోట చేర్చి ఆధ్యాత్మిక మార్గంలో నడిపే శక్తి కలిగివుంటాయని అన్నారు. ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ భక్తులకు ఆత్మీయ దైవానుభూతి కలగాలని కోరుకుంటున్నాను అంటూ తన సందేశాన్ని రాజేశ్వరరావు అయ్యప్ప స్వాములకు అందించారు.

## న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ పేదవారికి చేత అందించేందుకు ముందుంటుంది...




- పెద్ద గొల్ల నాగరాజు యాదవ్....

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఐడియల్ కుకట్పల్లి చెరువు దగ్గర న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ అధినేతలైన వెంకటస్వామి చిరంజీవి ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది దివ్యాంగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి గ్రామం సంగారెడ్డి జిల్లాకు చెందిన పెద్దగొల్ల పార్వతమ్మ ఈ మధ్యనే అకాల మరణం చెందారు. వారి ఆత్మ శాంతించాలని వారి జ్ఞాపకార్థంగా వారి కుమారులైన పెద్దగొల్ల నాగరాజు, నరసింహులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి బోడ అనిల్ దౌర్జన్యం

-ప్రత్యర్థి బిజెపి మద్దతు దారుడి అనుచరుని పై కత్తి తో దాడి పోలీస్ లకు పిర్యాదు

**తెలుగు వెలుగు (వికారాబాద్, డిసెంబర్-10)**
అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ బరిలో దిగిన అభ్యర్థి ప్రత్యర్థి బిజెపి పార్టీ మద్దతు ద్వారా పోటీలో ఉన్న అభ్యర్థి మద్దతు దారుడిపై కత్తితో దాడి చేయించిన సంఘటన వికారాబాద్ జిల్లా
ధారూర్ మండలం, ధర్మపూర్ లో గురువారం చోటు చేసుకుంది. గ్రామంలో బిజెపి అభ్యర్తి సమ్మని కృష్ణ కి మద్దతుగా నిలిచిన బుడ్డ కృష్ణ (తండ్రి:పాపయ్య) పై కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బోడ అనిల్ అనుచరుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి కత్తితో దాడి చేసినాడని పోలీస్ లకు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నాడు. ఈ దాడిలో తీవ్రంగా రక్తం గాయ లైన కృష్ణను వైద్యం కోసం వికారాబాద్ కు తరలించారు.



# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగ పరుచుకోండి

» వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, డా.కె.పట్టాభి రామారావు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 11**
హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, డాక్టర్ కె.పట్టాభిరామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ.. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి తేదీ: 21 డిసెంబర్ 2025 ఆదివారం రోజున జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టు మరియు నర్సంపేట, పర్కాల కోర్టులలో నిర్వహించ తలపెట్టామని తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడం కొరకు వరంగల్, హనుమకొండ జిల్లాల వివిధ న్యాయమూర్తులతో, పోలీసు, రెవెన్యూ అధికారులతో, వరంగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను మరియు రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు మరియు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని




కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించు కోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ మరియు చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి, ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటివరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 692 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 328, ఎన్.ఐ.యాక్ట్ - 79, ఎం.ఎ.సి.టి.- 61, మనీ రికవరీ-10, అదర్ సివిల్ -06, ఎలక్ట్రిసిటి కేసులు- 208, బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు - 900, బి.ఎస్.యన్.ఎల్. ప్రీ-లిటిగేషన్ కేసులు-110 అని తెలిపారు. ఈ కేసులను పరిష్కరించుటకు వరంగల్ జిల్లాలో-07, నర్సంపేట మండల కోర్టులో-01 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఇప్పటి వరకు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 743 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 555, ఎన్.ఐ.యాక్ట్ - 61, ఎం.ఎ.సి.టి.- 45, మనీ రికవరీ-05, సివిల్ -40, మరియు బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు - 1948, బి.ఎస్.యన్.ఎల్. ప్రీ-లిటిగేషన్ కేసులు-243 అని తెలిపారు. ఈ కేసులను పరిష్కరించుటకు హనుమకొండ జిల్లాలో-10, పర్కాల మండల కోర్టులో-02 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.

కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా సహకరించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి తేదీ:04.12.2025 నుండి ప్రి-లోక్ అదాలత్ ను న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి సులభతరం అవుతుందని భావిస్తున్నామన్నారు. రాజీ పడదగు కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను సాయంత్రం 5.00 గంటలలోపు రాజీ కుదుర్చుకునేలా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ, ఇంచార్జి కార్యదర్శులు ఎ.ప్రదీప్, జి.రామలింగం పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ దాబా ప్యూర్ వెజిటేరియన్ గొప్ప ప్రారంభం







**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 11**
హనుమకొండ రామకృష్ణ కాలనీలోని సుబేదారిలో శ్రీకృష్ణ దాబా ప్యూర్ వెజిటేరియన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని శ్రీకృష్ణ దాబా వెజిటేరియన్ మేనేజ్మెంట్ కుటుంబ సభ్యులతో కలిసి మేనేజ్మెంట్ నిర్వాహకులు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. తొలుత శ్రీకృష్ణ ధాబా మేనేజ్మెంట్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేనేజ్మెంట్ నిర్వాహకులు ఒకరైన పల్లెల శ్రీనివాస్ మాట్లాడుతూ.. వరంగల్ నగర ప్రజలకు చేరువ ఎందుకు శ్రీకృష్ణ ధాబా ప్యూర్ వెజిటేరియన్ ప్రారంభించామని, ఇందులో ప్యూర్ వెజిటేరియన్ తో కూడిన పలు బిర్యాని మోడల్స్ అందుబాటులో ఉన్నాయని, నగర ప్రజలు సద్వినియం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ ధాబా మేనేజ్మెంట్ నిర్వాహకులు జూలూరు అమరేందర్, వేటూరి జగదీష్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ లో సత్తా చాటిన బీజేపీ

**- 40కిపైగా స్థానాల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు**
**- గత పంచాయతీ ఎన్నికల్లో పార్లమెంట్ మొత్తం పోటీ చేసినా 21 స్థానాలకే పరిమితం**
**- ఈసారి తొలిదశలోనే 40 స్థానాలకుపైగా కైవసం చేసుకున్న కమలనాథులు**
**- చక్రం తిప్పిన బండి సంజయ్**
**- కార్యకర్తలకు అండగా ఉంటూ వ్యూహాత్మక ప్రణాలిక రచించిన వైనం**
**- 2, 3 దశల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కంటే అధిక స్థానాలు సాధించేలా వ్యూహం రూపొందించిన సంజయ్**



కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటింది. గత పంచాయతీ ఎన్నికల్లో ఈ పార్లమెంట్ పరిధిలోని మొత్తం 800లకు పై చిలుకు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహిస్తే.... కేవలం 22 స్థానాల్లో మాత్రమే బీజేపీ బలపర్చిన అభ్యర్థులు గెలిచారు. కానీ ఈసారి మాత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ కమార్ ఆధ్వర్యంలో తొలి దశ ఎన్నికల్లోనే 40కిపైగా స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయ కేతనం ఎగరేయడం విశేషం. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో తొలిదశ ఎన్నికల్లో 160 స్థానాల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులు పోటీ చేశారు. అందులో నాలుగో వంతుకుపైగా స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం విశేషం.
తొలిదశ ఎన్నికల్లో గెలిచిన మరో 10 మందికి ఇండిపెండింట్ అభ్యర్థులు సైతం బండి సంజయ్ సమక్షంలో బీజేపీ గూటికి చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు జిల్లా బీజేపీ నేతలతో, బండి సంజయ్ తో మంతనాలు జరుపుతున్నారు. కేంద్ర నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా గ్రామాల అభివృద్ధికి నయాపైసా కూడా ఇయ్యకపోవడమే ఇందుకు కారణమని ఇండిపెండెంట్ అభ్యర్థులు చెబుతున్నారు. పైగా బండి సంజయ్ ఎంపీగా, కేంద్ర మంత్రిగా కొనసాగుతన్నందున ఎంపీ లాడ్స్, సీఎస్సార్ ఫండ్స్ తోపాటు కేంద్రంతో మాట్లాడిన అత్యధిక నిధులను గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీసుకొచ్చే అవకాశముందని వారు భావిస్తున్నారు. బండి సంజయ్ సైతం... గ్రామాల అభివృద్ధిపై తాను ప్రత్యేక చొరవ తీసుకుని వివిధ రూపాల్లో నిధులు తీసుకొస్తానని పలుమార్లు చెప్పడంతో బీజేపీలో చేరితేనే తమ గ్రామాలకు ప్రయోజనం ఉంటుందని భావిస్తున్న పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఈ మేరకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.
పార్టీ గుర్తుల్లేకుండా ఎన్నికలు జరుగుతుండటంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రచారం చేయలేదు. కానీ బీజేప పక్షాన పోటీ చేస్తున్న అభ్యర్థులందరితో నిరంతరం టచ్ లో ఉన్నారు. వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని వారికి వివరిస్తూ... అప్రమత్తం చేస్తూ వచ్చారు. టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పోల్ మేనేజ్మెంట్ పై పలు సూచనలు చేశారు. చివరి నిమిషం వరకు అభ్యర్థుల పరిస్థితిపై ఆరా తీస్తూనే గెలుపు తీరానికి చేర్చడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవడం గమనార్హం. వాస్తవానికి తొలి దశ ఎన్నికల్లో 30 స్థానాల్లో మాత్రమే విజయం సాధిస్తామని బీజేపీ నేతలు అంచనా వేశారు. 2, 3 దశ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ధీటుగా స్థానాలను కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయని భావించారు. కానీ తొలిదశలోనే అనుకున్నదానికంటే ఎక్కువ సీట్లు రావడంతో బీజేపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

# ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవాలు నిషేధం

- వికారాబాద్ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ స్నేహ మెహ్రా

**తెలుగు వెలుగు ( వికారాబాద్, డిసెంబర్ -11)**
జిల్లాలో మూడు దశల పంచాయతీ ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సిసి) అమల్లోనే కొన సాగుతుందని అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలి దశ ఫలితాలు వచ్చినా గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు పేరు తో డీజేలు వంటి వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధం. ఉంటుందని తెలిపారు. ఎంసిసి కొన సాగుతున్నంత కాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని, నియమాలను అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అని తెలిపారు. శాంతియుత వాతావరణం కోసం ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.




# ఆలస్యం అయితే సస్పెన్షన్ చేస్తారు ఆకలివేస్తే అన్నం ఎవరు పెడతారు

- సోసియల్ మీడియా ద్వారా కలెక్టర్ ను ప్రశ్నించిన ఎన్నికల సిబ్బంది

**తెలుగు వెలుగు: వికారాబాద్, డిసెంబర్-11:**
ఒక్క నిమిషము విధులకు ఆలస్యం అయ్యిందని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి సిబ్బందిని సస్పెండ్ చేస్తున్నారు. తాము ఉదయం టిఫిన్ లేదు మధ్యాహ్నం భోజనము లేక పస్తులుండి ఎన్నికల నిర్వహణ ఎలా చెయ్యాలని ప్రశ్నించిన సంఘటన గురువారం మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ లో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను సిబ్బంది నిలిపివేశారు. ఉదయం నుంచి టిఫిన్ కూడా అందించలేదని, మధ్యాహ్నం భోజనం పూర్తిస్థాయిలో అందించలేదంటూ నిరసన వ్యక్తం చేస్తూ కౌంటింగ్ ప్రక్రియకు దూరంగా ఉన్నారు. తమకు భోజనం అందిన తర్వాతే కౌంటింగ్ ప్రారంభిస్తా మంటూ భీష్మించి కూర్చున్నారు. వికారాబాద్ జిల్లా...



ఆలస్యంగా ప్రారంభమైన కౌంటింగ్
బషీరాబాద్ మండల కేంద్రంలోని ఎన్నికల కేంద్రంలో ఒకటిన్నర గంటలు ఆలస్యంగా ముగిసిన పోలింగ్, ఎన్నికల సిబ్బందికి భోజనాలు సరిపడా అందించలేదంటూ అసహనం వ్యక్తం చేసిన సిబ్బంది. ప్రతి మండలానికి ఐదు లక్షల చొప్పున ఎలక్షన్ ఫండ్ వచ్చినట్టు పక్క సమాచారం ఉందని ఎన్నికల సిబ్బంది వాపోయారు. గ్రామాల లో ఉండే వార్డులను బట్టి ఒక్కొక్క గ్రామపంచాయతీల కి చిన్న, పెద్ద సిబ్బందిని లెక్కపెట్టి వార్డుల వారీగా డబ్బులు కేటాయించాల్సి ఉంటుంది. అయితే ఆ డబ్బు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది. వికారాబాద్ జిల్లాలో డబ్బు ప్రభుత్వం నుండి వచ్చినప్పటికీ భోజనం ఏర్పాట్లు ఎందుకు చెయ్యలేదని, అభ్యర్థులు ఏర్పాటు చేసిన భోజనాలు వడ్డించినట్లు ఆరోపణలు వచ్చాయి.

# దేశవ్యాప్తంగా తమ రిటైల్ కార్యకలాపాలను విస్తరించిన లేక్ షోర్ మాల్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
హైదరాబాదులో తమ తాజా రిటైల్ గమ్యస్థానం దేశవ్యాప్తంగా కంపెనీ నిర్వాహణలోని ఆరవ ప్రాపర్టీ అయిన లేక్ షోర్ ను కూకట్పల్లిలోని వై జంక్షన్ వద్ద ప్రారంభించినట్టు లేక్ షో నేడు వెల్లడించింది. భారత దేశవ్యాప్తంగా లేక్ షో యొక్క కమ్యూనిటీ కేంద్రీకృత వాణిజ్య కేంద్రాల ఓటు పోలియోను బలోపేతం చేస్తుందని హైదరాబాద్ మార్కెట్లోకి లేట్ షోర్ ప్రవేశాన్ని సూచిస్తుందని హైదరాబాద్ లో అత్యధిక జనసాంద్రత కలిగిన నివాస ప్రాంతాలలో ఒకదానిని సేవ చేయడానికి రూపొందించబడిన పూర్తిగా ఇంటిగ్రేటెడ్ రిటైల్ డెవలప్మెంట్ ను వై జంక్షన్ వద్ద లెగ్ షోర్ ప్రారంభించినట్టు వారు తెలియజేశారు. దాదాపు 1.6 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న లేక్ షో జంక్షన్ అనేది నగరంలో అత్యధిక జన సాంద్రత కలిగిన వేగంగా అభివృద్ధి చెందుతున్న నివాస మార్కెట్లలో ఒకటైన బాలానగర్లోని కూకట్పల్లి చుట్టుపక్కల పరిసర ప్రాంతాల కూడలి వద్ద వ్యూహాత్మకంగా ఉన్నాయి పూర్తి ఇంటిగ్రేటెడ్ రిటర్న్ డెవలప్మెంట్. ఈ ఈ ప్రాంతీయ మాల్ దాని చుట్టూ పక్కల ప్రాంతాలవాసుల ప్రధాన అవసరమైన డీటెయిల్ ఆహారం వినోదం కమిటీ స్థలాల క్యూ రేటెడ్ మిశ్రమాన్నించే భారీ ఫార్మాట్ రోజువారి బ్రహ్మోత్సవం రూపొందించబడిందని తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా లేక్ స్టోర్ సహాయ వ్యవస్థాపకుడు మరియు సిఈఓ అశ్విన్పురి మాట్లాడుతూ మా లక్ష్యం ఏమిటంటే సహజమైన ఆళ్లగరమైన చుట్టుపక్కల పరిసరాలలో లోతుగా అనుసంధానం నించబడిన ఒక గమ్యస్థానాన్ని సూచించడం మా లక్ష్యం. ఈ పరిసర ప్రాంతాలు ఈ స్థాయిలో అభివృద్ధి కోసం చాలా కాలంగా వేచి ఉన్నాయని మేము రోజువారి జీవితానికి నిజంగా విలువను జోడించే దానిని నిర్మించడంపై దృష్టి పెట్టామని అది షాపింగ్ అయినా బయట తినడమైనా లేదా కలిసి ఈ సమయం గడపడమైనా వై జంక్షన్ ఈ కమ్యూనిటీ తమ సమయాన్ని అత్యుత్తమంగా గడిపే ప్రదేశానికి సహజ కొనసాగు ఇంకా మారాలని మేము కోరుకుంటున్నామని తెలియజేశారు. ఫ్యాషన్ ఎలక్ట్రానిక్స్ గృహ కుటుంబ వినోద వ్యాప్తంగా పెద్ద ఫార్మాట్ రిటైలర్ల బలమైన వై జంక్షన్ అందిస్తుందని వీటిలో లైఫ్ స్టైల్ హెచ్ ఎం స్టైల్ యూనియన్ మ్యాక్స్ ఆర్బి స్పార్ హెూం సెంటర్ రిలయన్స్ డిజిటల్ వంటి పెద్ద జాతీయ మరియు అంతర్జాతీయ బ్రాండ్లు ఉన్నాయని ఆయన తెలియజేశారు. ఈ మాల్ లో 250కు పైగా బ్రాండ్లు మరియు 40 కి పైగా అండ్ బి అవుట్ లెట్లు ఉన్నాయి అని ఇది నగరంలో అత్యంత సముద్రమైనా వాణిజ్య డ్రైవింగ్ ఆఫర్లలో ఒకటిగా నిలిచిందని తెలిపారు ఈ మాల్ హైదరాబాద్కు మొదటిసారిగా నెక్స్ట్ బేబీ షాప్ ను కూడా తీసుకువస్తుందని అంతేకాకుండా నగరంలో తొలిసారిగా ఒక ప్రీమియం ఎలక్ట్రానిక్ బ్యాండ్ కూడా ఇక్కడకు రాబోతుందని తెలియజేశారు. ఈ ప్రాజెక్టులో వైవిధ్యంగా నిలిచే ఒక అంశం ది పార్క్ ఇన్ లెవెల్ లో ఉన్న ఓపెన్ టూ స్కై ల్యాండ్ స్కేప్ కమ్యూనిటీ జోన్ కుటుంబాలు సామాజిక సమావేశాలకు అనుభవ పూర్వక స్థలముగా తీర్చిదిద్దపడిన ఈ పార్కులో పిల్లలు ఆటస్థలాలు అవుట్డోర్ సీటింగ్ యాక్టివిటీ జోన్లుగా ఉన్నాయి లీజర్ ఆఫర్లో ఐమాక్స్ ఆడిటోరియం పూర్తిగా అంకితమైన పిల్లల స్క్రీన్ తో సహా తొమ్మిది స్క్రీన్ల పివిఆర్ సినిమా ఉందని తెలియజేశారు. భారతదేశంలోని అగ్రశ్రేణి వర్ణించే రియల్ ఎస్టేట్ ఆపరేటర్లు ఒకటిగా లేక్షూర్ స్థానాన్ని ఈ ప్రారంభం ఉన్న రుద్రాభిస్తుందని ఆయన తెలియజేశారు దాని స్థానాన్ని మరింత బలపరుస్తుందని కంపెనీ ఇప్పుడు 6.3 మిలియన్ చదరపు అడుగుల పోర్ట్ పోలియోను కలిగి ఉంది అని 1000 కంటే ఎక్కువ దుకాణాలు వార్షిక కస్టమర్ సందర్శనములు 20 మిలియన్లకు మించి ఉన్నాయని ఆయన తెలియజేశారు.

# మంచిర్యాల జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన మొదటి విడత పంచాయితీ ఎన్నికలు

- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 11:**




2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం మొదటి విడత సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి,మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గురువారం ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి,కౌంటింగ్ ప్రక్రియను అదనపు ఎన్నికల అధికారి,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావుతో కలిసి పరిశీలించారు.ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 మొదటి విడతలో జిల్లాలోని జన్నారం,దండేపల్లి,లక్షెట్టిపేట,హాజీపూర్ మండలాలలో సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు.జిల్లాలో గుర్తించిన 24 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు.ఆ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట సగర సంగం నూతన కార్యవర్గం నియామకం....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జగద్గిరిగుట్ట సగర సంగం నూతన కార్యవర్గం నియామకం జరిగింది. నూతన అధ్యక్షులుగా వేముల సుదర్శన్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా సూరాయపల్లి భీమయ్య సాగర్, కోశాధికారిగా మోడల వెంకటరమణ సాగర్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేపీ రామ్ సాగర్ , వైస్ చైర్మన్ గా మోడల రాములు సాగర్ , స్టీరింగ్ కమిటీ సభ్యులుగా కేపీ రాములు సాగర్, ఏ శ్రీనివాస్ సాగర్ (రాచాల), ఏ శ్రీనివాస్ సాగర్ (కన్మనూరు), ఏ వెంకట స్వామి సాగర్, ఏ మారుతి సాగర్, బంగారు నరసింహ సాగర్, ఆర్కే దయ సాగర్, సిహెచ్ శ్రీనివాస్ సాగర్, డి గోపాల్ సాగర్, డి శ్రీరాములు సాగర్, ఎస్ గంగాధర్ సాగర్, ఏ కొండయ్య సాగర్, ఎన్ రామకృష్ణ సాగర్, కె వెంకటేష్ సాగర్, ఉపాధ్యక్షులుగా ఇన్ చంద్రశేఖర్ సాగర్, కే రాజేష్ సాగర్, ఎం కృష్ణసాగర్ ఎం వెంకటకృష్ణ సాగర్, జి ఆంజనేయులు సాగర్, కె.పి శివసాగర్, సంయుక్త కార్యదర్శులుగా ఆర్. చంద్రమోహన్ సాగర్, ఎం. బాలరాజు సాగర్, జి. ప్రవీణ్ సాగర్, సిహెచ్ శ్రీనివాస్ సాగర్, ఉప కోశాధికారులుగా జి లక్ష్మీనాథ్ సాగర్, కే శేఖర్ సాగర్, జి కృష్ణ సాగర్, డి భాస్కర్ సాగర్, కార్యనిర్వహణ కార్యదర్శిలుగా ఎం రామాంజనేయులు సాగర్, కే ఆంజనేయులు సాగర్, ఎమ్మెస్ శ్రీనివాస్ సాగర్, ప్రచార కార్యదర్శులుగా ఎం పరమేష్ సాగర్, ఏ రవి సాగర్, కార్యవర్గ సభ్యులుగా బి నాగరాజు సాగర్, జి వెంకటేష్ సాగర్, జి మనోజ్ సాగర్, సిహెచ్ ప్రకాష్ సాగర్ తదితరులు ఎన్నికయ్యారు.

తెలుగు-వెలుగు


# దిష్టితో చెట్లు మాడిపోతాయా?

**– హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏ ఎస్ శ్రీనివాస్**



**తెలుగు వెలుగు-హైదరాబాద్:**
నేడు శాస్త్ర సాంకేతికతలతో ప్రపంచం దూసుకుపోతుందని మరోవైపు మూఢనమ్మకాలు మనల్ని అధః పాతాళానికి నెడుతున్నాయని హ్యూమన్ రైట్స్ పౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ఏ..ఎస్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

గురువారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, వీటిని చదువురాని అమాయక ప్రజలే నమ్ముతారనే ఆలోచన సమాజంలో ఉంది కానీ విద్యావంతులు పాలకులు సైతం నమ్ముతున్న తీరు ఆశ్చర్యాన్ని గురి చేస్తుందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గత కొన్ని నెలలుగా కొబ్బరి చెట్లు ఎండిపోవడానికి తెలంగాణ వాళ్ళ దిష్టి కారణమని, ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించడం విస్మయం కలిగిస్తుంది అన్నారు. సముద్రపు నీరు వెనక్కి రావడం మురుగు కాలువ నీటిలో లవణాల శాతం పెరగడం వంటివి అసలు కారణాలన్నీ వేదికలు చెబుతుండగా దిష్టి గురించి మాట్లాడడం పాలకుల అజ్ఞానానికి నిదర్శనం ఇలాంటి మాటలు ప్రాంతీయ విద్వేషాలు కూడా రగిలిస్తాయని అన్నారు.

**ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో మంత్రగాళ్ళ మోసాలు**

ఇప్పటికే అనేక గ్రామీణ ప్రాంతాలలోమంత్రగాళ్ల పేరుతో జనం మోసపోతున్నారని బాణామతి చేతబడులతో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, క్షుద్ర పూజలు వంటి సంఘటన నిత్యం ఎక్కడో ఒకచోట వెలుగులోకి వస్తూనే ఉన్నాయని తల్లి కడుపులో నుంచి పుట్టబోయే బిడ్డ ముహూర్తాలు చూసి కనే రోజులు వచ్చాయని, మనిషి మరణానికి సైతం మంచి చెడు చూస్తున్నారని ప్రజల్లో అందవిశ్వాసాలు సమాజంలో ఏ స్థాయిలో ఉన్నాయో దీనిబట్టి అర్థమవుతుందని పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణలో కొన్ని ప్రాంతాలలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు ప్రారంభం సందర్భంగా గర్భిణీలు వితంతువులు, కొబ్బరికాయలు కొట్టడానికి వెనుకాడుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారని, ఇంత సైన్స్ అభివృద్ధి చెందినప్పటికీ ప్రజలు శాస్త్రీయ జీవన విధానాన్ని అలవర్చుకోకపోవడం విచారకరం దిగ్భ్రాంతి చెందే అంశం అన్నారు.

ఇప్పటికే కొన్ని గ్రామాలలో వ్యాధులు తగ్గించుకోవడానికి గంతు బలులు నరబలులు జరిగే వార్తలు వినబడుతున్నాయని మరోవైపు మంత్రాల నేపథంతో దాడులు హత్యలు పెరుగుతున్నాయని మానసిక బలహీనత వలన విచక్షణ కూలిపోయి అతీంద్రియ శక్తులను నమ్మడం వల్లనే సమాజంలో ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని ప్రజలలో రోజురోజుకు శాస్త్రీయ వైఖరి ప్రశ్నించే తత్వం లోపించడమే ఈ గుడ్డి నమ్మకాలకు కారణమని ఇదే కాకుండా పాలకుల్లో కూడా శాస్త్రీయ వైఖరి లోపించడం దీనికి ప్రధాన కారణమని చెప్పవచ్చు అన్నారు. మితిమీరిన మత విశ్వాసాలు ఆశాస్త్రీయ బోధనలు ప్రభుత్వం విధానాలు, ప్రజలని మరింత మూఢత్వంగా ప్రేరేపిస్తున్నాయని దేశంలో సైన్స్ ఆవిష్కరణలు కన్నా సూడో సైన్సు కు ఆదరణ పెరుగుతుందని సమాజ అభివృద్ధికి మూలం విజ్ఞాన శాస్త్రవే కావున విద్యాసంస్థల్లో శాస్త్రీయ ప్రగతిశీల అభ్యాసనం జరగాలని ప్రభుత్వాలు హేతుబద్ధ శాస్త్రీయ ఆలోచన విధానాలు ప్రోత్సహించాలని ఆకాంక్షించారు.

# ఆయన కండ్లు.. ఇద్దరికి వెలుగులు

**– నేత్రదాత సత్యనారాయణకు ఘనంగా నివాళులు**




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 11:**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని కళ్యాణ్ నగర్ కు చెందిన గుల్బం సత్యనారాయణ(67) అనే వృద్ధుడు గత నెల 30న మృతి చెందగా, విషాదంలో కూడా కుటుంబ సభ్యులు మృతుని నేత్రాలను దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. ఈ సంబర్భాన్ని పురస్కరించుకొని, గురువారం నేత్రదాత సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షులు మామిడి శ్రీధర్, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కేవస్ వాసు నేత్రదాన అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నేత్రదానంపై అపోహలు, అనుమానాలు విడనాడి మరణానంతరం నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంతో విలువైన మనర్పించిన వ్యక్తి నేత్రాలను నిప్పుకో, మట్టికో అర్పించడంకంటే... ఆ నేత్రాలను దానం చేస్తే, చీకట్లో మగ్గుతున్న ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత కుమారులు సతీష్, రమేష్, సురేష్, నరేష్ తోపాటు కుటుంబ సభ్యులు, బంధువులు, పలు ప్రముఖ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్లు, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండలం లో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారాలలో పాల్గొన్న

## నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటసునీత లక్ష్మారెడ్డి



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 11**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లోని మానేపల్లి అందుగులపల్లి మహమ్మద్ నగర్ తండా ధర్మారం కుకునూరు ఉప్పు లింగాపూర్ వెల్దుర్తి శేరీలగ్రామాలలో స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన జరగనున్న స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ ఎస్ పార్టీకి సంబంధించిన సర్పంచ్లను గెలిపించుకోవాలని ఆమె తెలియజేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత మూడవసారి జరుగుతున్నటువంటి స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత బీ.ఆర్.ఎస్ నాయకుల బాధ్యతని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయి కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో రెండు సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేసిందని తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఏమి చెందలేదని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎంతో అభివృద్ధి చేస్తాము అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత సౌకర్యాన్ని కల్పించిందని ఎటువంటి ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేని ప్రభుత్వానికి తగిన గుణపాఠం స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలోన తెలంగాణ రాష్ట్ర ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాలని ఆమె తెలియజేశారు బి ఆర్ ఎస్ ప్రభుత్వం పరిపాలన ఉన్ననన్ని రోజులు ఏ ఒక్క రైతు కైనా రైతులు పండించుకున్నటువంటి పంటకు రైతు రుణ పెట్టుబడి కోసం సరియైన సమయాలలో రైతుబంధు వేసినటువంటి ఘనత గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి దక్కిందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాలు గడిచిన రెండు పర్వాల్ల రైతులకు రైతు భరోసా అని పేరుతో రైతుల బ్యాంకు ఖాతాలో వేసిన అసంఘటిత పర్వాన్ని ఎదురుచూసిన తెలంగాణ రైతులు ప్రస్తుతం ఎన్నికల పర్వంతో మబ్బే పెట్టి ఇప్పటికీ కూడా రైతుల ఖాతాలో రైతు భరోసా ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆమె తెలియజేశారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మూడు విడుదలుగా సర్పంచ్ ఎన్నికలను నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎన్నికల తర్వాతనైనా రైతు భరోసా రైతుల ఖాతాలో పాడేనా నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ఎలా ఉందో ఆలోచించుకొని స్థానిక సంస్థ ఎన్నికలలో నిలబడినటువంటి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకొని విధంగా అందరం ఉండాలని బి ఆర్ ఎస్ నాయకులకు తెలియజేస్తున్నానని ఆమె తెలియజేశారు

# వెల్దుర్తి మండలం నెల్లూరు సర్పంచ్ అభ్యర్థిగా బబ్బూరి సత్యనారాయణ గౌడ్



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 11**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లోనినెల్లూరు గ్రామం పేరు చెప్తే మొట్టమొదటగా గుర్తుకు వచ్చే పేరు బబ్బురి సత్యనారాయణ గౌడ్ పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన , పోలీస్ స్టేషన్ అయినా, తహసిల్దార్ కార్యాలయం అయినా అధికారులతో మాట్లాడి అతని వాక్చాతుర్యంతో నెల్లూరు గ్రామ ప్రజలకు సత్వర న్యాయం చేకూరిస్తాడు టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ కారుడుగా పేరున్న బబ్బూరి సత్యనారాయణ గౌడ్ కరెంటు విషయంలో అధికారులతో వాదించి జైలు జీవితం గడిపి వచ్చాడు, మెదక్ జిల్లాలో ప్రముఖ నాయకులంతా బబ్బురి సత్యనారాయణ గౌడ్ వాక్చాతుర్యానికి ఫిదా అవుతారు రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో అవకాశం ఇచ్చినట్లయితే సర్పంచ్ గా కాకుండా ఒక సేవకుడిగా పేద ప్రజల సమస్యల పట్ల మేలు చేకూరుస్తానని గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకుంటానని కులమతాలకతీతంగా ప్రజలందరికీ సేవకుడిగా పని చేస్తానని బబ్బురి సత్యనారాయణ గౌడ్ తెలియజేశారు రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను వేడుకున్నాడు.

# సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ష్ రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల జీవన్ నియామకం.



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 11**
తెలంగాణ ఎన్జీవోల సంఘానికి అనుబంధంగా ఉన్న సర్వే అండ్ ల్యాండ్ ల్యాండ్ రికార్డ్స్ సంఘం, రాష్ట్ర కార్యదర్శిగా అకుల జీవన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడ%శీ% తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి సత్యనారాయణ , రాష్ట్ర సహాయ కార్యదర్శులు పోరండ్ల రాకేష్ , కల్వకుంట్ల జగదీష్ కుమార్ ని టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.
ఈ సందర్భంగా దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భూపరిమాణం, భూ పత్రాల సంరక్షణ, భూసంబంధిత ప్రజా సేవలు, రెవెన్యూ పునర్విభజన వంటి కీలక రంగాలలో ప్రభుత్వానికి బలం చేకూర్చే అతిముఖ్యమైన విభాగాలలో ఒకటిగా నిలిచి, రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఉద్యోగులతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తోందని ఈ విభాగం ఉద్యోగుల ఐక్యత, సమస్యల పరిష్కారం, సంక్షేమం, సేవల ప్రమాణాల పెంపు వంటి అంశాలలో సంఘం నిరంతరం కృషి చేస్తోందని సంఘం అభివృద్ధి, ఉద్యోగుల హక్కులు, సంక్షేమ కార్యక్రమాల విస్తరణకు ఎన్నికైన ఈ కొత్త నాయకత్వం బలంగా పని చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల ప్రక్రియ చక్కగా పూర్తికావడానికి సహకారాన్ని అందించిన రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ , కార్యదర్శి ముజీబ్ కి తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా పక్షాన , సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంఘం పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ల సంఘం రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మిందర్ సింగ్ ,పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ ,4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంఘం నాయకులు జీవన్ రెడ్డి, బరిగేల శ్రీనివాస్ ,మాడిశెట్టి ఫణి సంతోష్ కుమార్ , కుర్ర మధు ,సంపత్, కరుణాకర్ ,రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడిన రామగుండం సీపీ



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 11:**
గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంథని మండలం గుంజపడుగు ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడి ఆమె ఓటర్ గుర్తింపు వివరాలు, వార్డ్ సమాచారం తెలుసుకున్నారు. ఓటు ఎక్కడ పోలింగ్ బూత్ లో వినియోగించుకోవాలో తెలపడం జరిగింది. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే అక్కడున్న పోలీసు సిబ్బందిని సహాయం చేస్తారని సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు, ప్రతి ఓటరు స్వేచ్ఛగా, భయభ్రాంతులు లేకుండా ఓటు వేయడానికి సమగ్రంగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

# భారత సైన్యంలో సెలెక్ట్ అయిన ద్రోణాచార్య విద్యార్థులు.




**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 11**
ఇంటర్మీడియట్ విద్య అభ్యసిస్తూనే భారత సైన్యంలో ఉద్యోగాన్ని సాధించడంలో విశేష కృషి చేస్తున్న విద్యాసంస్థ ద్రోణాచార్య విద్యసంస్థ అని ఎస్విజేసి, ద్రోణాచార్య విద్యాసంస్థల చైర్మన్ ఊటుకూరి మహీపాల్ రెడ్డి అన్నారు. ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు భారత సైన్యంలో సెలెక్ట్ ఐన సందర్భంగా వారిని కళాశాలకు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.కళాశాలకు చేరుకున్న సైనికులకు విద్యార్థుల కరతలాధ్వనుల మధ్య స్వాగతం పలికారు.సైనికులకు వీర తిలకం దిద్ది శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా భారత సైన్యంలో ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులకు వారు పడిన కష్టాన్ని వారు చేసిన కృషిని తెలియజేశారు. గొప్ప ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా ఎస్విజేసి, ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ విద్యా సంస్థల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ డిఫెన్స్ అకాడమీలో ఇంటర్మీడియట్ చదువుతూనే, దేశ సైన్యంలో సుమారు 38 మంది సెలెక్ట్ అయ్యారని చెప్పుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ లో అత్యున్నతమైన శిక్షణను అందించడానికి నైపుణ్యం గల కోచ్ లు ఉన్నారని, అదేవిధంగా అత్యున్నతమైన ప్రమాణాలు కలిగినటువంటి విశాలమైన మైదానం కలదని అన్నారు. విద్యార్థులకు శిక్షణ అందించిన కోచ్ లకు , సెలెక్ట్ కాబడిన యువకుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా భారత సైన్యంలో శిక్షణను పూర్తిచేసుకుని ,పలు ప్రాంతాల్లో విధులను కొనసాగిస్తున్న అభ్యర్థులు మాట్లాడుతూ ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీలో ఇంటర్మీడియట్ చదువుతూనే సైన్యంలో ఉద్యోగం సాధించామని, ఇక్కడ అత్యున్నత ప్రమాణాలతో కూడిన శిక్షణను అందిస్తారని, శిక్షణ తీసుకోవడంతో పాటు ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యానికి తగ్గట్టు చాలా కష్టపడితేనే ఉద్యోగం సాధించగలమని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా స్థాయిలోనే ఉద్యోగాన్ని సాధించడం చాలా గర్వంగా ఉందన్నారు. కళాశాల యజమాన్యానికి తల్లిదండ్రులకు కృతజ్ఞతులను తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఎస్ వి జె సి, ద్రోణాచార్య డిఫెన్స్ అకాడమీ విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరు మహిపాల్ రెడ్డి, విద్యాసంస్థల డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, కాంతాల రామ్ రెడ్డి, వంగల సంతోష్ రెడ్డి , వర ప్రసాద్, కళాశాల అధ్యాపకులు , కోచ్ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మల్యాల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట డిసెంబర్ 11**
**– మల్యాల బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీను,పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ లో చేరిక.**
**– కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రణవ్..**





ఈ నెల 17న జరిగే గ్రామ పంచాయతీ మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి అధిక స్థానాలు వచ్చేలా కృషి చేయాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.గురువారం రోజున ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆలూరి శ్రీను,పలువురు బిఆర్ఎస్,బీజేపీ నాయకులు పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పని చేసే ప్రభుత్వం అధికారంలో ఉందని,అధికార పార్టీకి ఓటు వేయడం ద్వారా అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్యాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన మొదటి విడత పంచాయితీ ఎన్నికలు

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11 తెలుగు వెలుగు**
రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు– 2025 మొదటి విడతలో జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. జిల్లాలో గుర్తించిన 24 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**– ఏరియా జీఎం రాధాకృష్ణ**



**మందమర్రి, డిసెంబర్ 11 తెలుగు వెలుగు**
సింగరేణి దినోత్సవ వేడుకలను ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా నిర్వహించేందుకు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అన్ని గనుల డిపార్ట్మెంట్ల అధికారులతో, ఉన్నత అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం మాట్లాడుతూ, డిసెంబర్ 23న నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ వేడుకలలో అన్ని రకాల ఆహార స్టాల్స్, కంపెనీకి సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి దినోత్సవ వేడుకలను ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం, జీఎల్ ప్రసాద్, ఏరియా (ఈఅండ్ఎం) భగవతి జ, ఎస్ కె ఏజెంట్ ఖాదిర్, డీజీఎం (పర్సనల్) సిహెచ్ అశోక్, డీజీఎం (ఐడి) కిరణ్ కుమార్, డివైసి ఎంఓ ఏరియా హాస్పిటల్ మధు కుమార్, సివిల్ (ఎస్సీ) శ్రీధర్, ఎన్విరాన్ మెంట్ అధికారి వెంకట్ రెడ్డి, ఏరియా ఉన్నత అధికారులు, గని మేనేజర్లు, గనుల, సంక్షేమాధికారులు పాల్గొన్నారు.
అశోక్ గెలుపు అభివృద్ధికి మలుపు

# వంటింటి సామాన్లతో సిద్ధంగా ఉండండి సర్‌లో ఓట్లు తొలగిస్తే దాడి చేయండి

**–మహిళలకు మమతా బెనర్జీ పిలుపు**

**తెలుగు వెలుగు కోల్‌కతా,డిసెంబర్11:**
పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మమతా బెనర్జీ మరోమారు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా గురువారం మహిళలను ఉసిగొల్పారు. ఆ సవరణ తర్వాత ఓటరు జాబితాలో పేర్లు తొలగింపునకు గురైతే కిచెన్ టూల్స్‌తో సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ పేరుతో మీ తల్లులు, సోదరీమణుల ఓట్లను లాక్కుంటారా..? ఎన్నికల సమయంలో దిల్లీ నుంచి పోలీసులను తీసుకువచ్చి మిమ్మల్ని బెదిరిస్తారు. జాబితాలో మీ పేరు లేకపోతే..మీ వద్ద వంటగదిలో వాడే పరికరాలు ఉన్నాయికదా..! వంటచేసేటప్పుడు వాడే ఆ పరికరాలు మీ బలం. మహిళలు ముందుండి పోరాడుతారు. మగవారు వారివెనక ఉంటారు. మహిళలా లేక భాజపానా..? ఎవరు బలవంతులో చూడాలని అనుకుంటున్నాను. నేను లౌకికవాదాన్నే నమ్ముతాను. ఇక్కడి ప్రజలను విభజించేందుకు ఎన్నికల సమయంలో భాజపా డబ్బు వాడి, వేరే రాష్ట్రాల నుంచి మనుషుల్ని దింపుతుంటుంది. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, నేతాజీ సుభాశ్ చంద్రబోస్ వంటివారు ఏనాడు ప్రజలను విభజించేలా వ్యవహరించలేదు. మరి మీరంతా ఎవరు..? భారత స్వాతంత్ర్యం కోసం బెంగాల్ ప్రజలు ప్రాణాలు త్యాగం చేశారు. ఇప్పుడు భారత పౌరులుగా నిరూపించుకోవాలని కృష్ణానగర్ ప్రాంతంలో
నిర్వహించిన ర్యాలీలో దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో భాజపా ఎంపీలకు ఇటీవల ప్రధాని మోదీ (ఖఓ ఓనీటతి) దిశానిర్దేశర చేశారు. ఆ పక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

# జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11 తెలుగు వెలుగు**
రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని దొనబండ, సబ్బెపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పెద్దంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను మండల తహశీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో భాగంగా జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా ఎన్నికల అనంతరం గెలుపొందిన అభ్యర్థులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. 80.04 శాతం ఓటింగ్ జరిగిందని, జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వసతుల అభివృద్ధికి కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలి

**– పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీ కృష్ణ**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11 తెలుగు వెలుగు**
విద్యా వసతుల అభివృద్ధికి కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ లో గురువారం జరిగిన సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీ కృష్ణ విద్యా పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ విద్య హక్కు అమలు ప్రస్తుతం వెలవెలబోతున్నదని, పరిస్థితి చాలా దారుణంగా ఉందని తెలిపారు. కాగితాలపై విద్య ఉచితంగా ఉందని చెప్పినా, పెద్దపల్లి తో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్య అందుబాటులో లేదని, చిన్నారులు పాఠశాలకు చేరుకోవడానికి కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోందని, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని అన్నారు. ప్రభుత్వ హాస్టల్ లు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని తెలిపారు. నవోదయ, ఎకలవ్య, కేంద్రియ విద్యాలయ, సైనిక్ స్కూల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి నియోజకవర్గానికి నవోదయ పాఠశాలను కోరినప్పటికీ, పొరుగు నియోజకవర్గానికి చెందిన విపక్ష ఎంపీ దానిని తమ ప్రాంతానికి తరలించారని మండిపడ్డారు. ఇలాంటి పక్షపాత నిర్ణయాలు విద్యా అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. ధర్మపురి ప్రాంతానికి నావోదయ పాఠశాలను తక్షణం ఆమోదించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల అభివృద్ధికి ఒక ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఒక కేంద్రియ విద్యాలయ్, ఒక సైనిక్ స్కూల్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విద్యే సమానతకు దారి అంబేద్కర్ ఉదాహరణ అని అన్నారు. విద్య దేశంలో అతిపెద్ద సమానతను తీసుకొచ్చే శక్తి, విద్యతోనే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితం మారిందని, అదే అవకాశం పెద్దపల్లి లోని ప్రతి ఎస్సీ, ఎస్టీ పిల్లలకు దక్కాలని అన్నారు. తమ ప్రాంతంలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం తక్షణమే నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత






**మందమర్రి, డిసెంబర్ 11 తెలుగు వెలుగు**
ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో డిసెంబర్ 3వ తేదీన జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మనోవికాస్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించినారు. ఆటల పోటీలలో గెలుపొందిన మనోవికాస్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ, ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ లు గురువారం విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని దివ్యాంగ పిల్లలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో ఓపికతో, ఎంతో శ్రమకు ఓర్చి ఇలాంటి పిల్లలకు చదువు చెప్పడం, కొన్ని పనులలో నేర్పరులనుగా చేయడం, ఇక్కడ వారికి శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, ఆయాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దివ్యాంగులు చాలా శక్తివంతమైన వారని, వారిలో ఏదో తెలియని శక్తి దాగి ఉంటుందని, దానిని వెలికి తీసి ప్రోత్సహించాలని అన్నారు.
మనోవికాస్ పాఠశాల పిల్లలకు సింగరేణి ఉద్యోగులు కూడా సహకరిస్తున్నరని, ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయపడుతున్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మనోవికాస్ పాఠశాలకు ఎలాంటి అవసరతలు ఉన్న తీర్చాలని, పాఠశాలకు సంబంధించిన అధికారులకు తెలిపారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. మనోవికాస్ విద్యార్థిని, విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ, డీజీఎం (పర్సనల్) సిహెచ్ అశోక్, సీనియర్ పిఓ శంకర్, టి సురేఖ, (మనోవికాస్ స్పెషల్ స్కూల్ ఇంచార్జ్), టి రాజలింగు, (పేరెంట్స్ కమిటీ వైస్ ప్రెసిడెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యంతోనే నిలిచిన మెడికల్ బోర్డు

**– హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్**




**మందమర్రి, డిసెంబర్ 11 తెలుగు వెలుగు**
సింగరేణి సంస్థలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల వైఫల్యంతోనే మెడికల్ బోర్డు నిలిచిపోయిందని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆరోపించారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో గత పది నెలల నుండి అరకొరగా కొనసాగుతున్న మెడికల్ ఇన్వాలిడేషన్ సైతం నిలిచిపోయిందని దీనిపై స్పందించాల్సిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యానికి తాబేదారులుగా మారి కార్మిక వర్గానికి తీరని ద్రోహం తలపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్పటికీ నూతనంగా ఒక్క గని కూడా ప్రారంభించకుండా, భూగర్భగనులను మూసేస్తూ, ఓపెన్ కాస్టులుగా మారుస్తుందని, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే సింగరేణి చరిత్ర పుటల నుండి కనుమరుగయ్యే పరిస్థితులు దాపురిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మెడికల్ బోర్డు ద్వారా ఉద్యోగాలు పొందిన యువ కార్మికులు ఈ విషయాలను గమనించి యాజమాన్యం అవలంబిస్తున్న తప్పుడు విధానాలను వ్యతిరేకించడంతో పాటు దీర్ఘకాలిక ఉద్యమాలకి సిద్ధం కావాలని కోరారు. సింగరేణి పరిరక్షణ కోసం కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ, ఉద్యమాలకు సిద్ధం కావాలని సూచించారు. సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగుస్తున్నందున వెంటనే యాజమాన్యం ఎన్నికల నిర్వహణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్ లలో ప్రైవేటు కార్మికులను కొనసాగిస్తూ, కోట్లాది రూపాయల అవినీతిని సింగరేణి యాజమాన్యం పెంచి పోషిస్తుందని, గతంలో సింగరేణి అధికారులు అవినీతికి పాల్పడిన సంఘటనలు ఉండేవి కావని, నేడు కోట్ల రూపాయల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు. కార్మిక వర్గ హక్కుల కోసం ఎంతోమంది త్యాగాలు చేసి పోరాడటంతోనే అనేక మంది కార్మికులు సంస్థలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువ కార్మికులు హెచ్ఎంఎస్ నాయకత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, సింగరేణి యాజమాన్య విధానాలను వ్యతిరేకిస్తూ, పోరాడేందుకు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా పలువురు యువ కార్మికులు యూనియన్లు చేరగా వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిప్పారపు సారయ్య, కేంద్ర కార్యదర్శి పార్వతి రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు జే శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాసరెడ్డి, వెల్డి సుదర్శన్, ఎస్ భువనచంద్ర, బి విజయ్ కుమార్, మహేందర్, శ్రీనివాస్, దుర్గం లక్ష్మణ్, యువ కార్మికులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శుక్రవారం డిసెంబర్ 12 2025

# గ్రామీణ పిల్లల సాధికారత, రైతు సముదాయాల బలోపేతం "మేక్ దెమ్ షైన్".

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 11: తెలుగు వెలుగు**

జీవవిజ్ఞాన రంగాల్లో విశ్వవ్యాప్తమైన గుర్తింపు కలిగిన సంస్థ "బేయర్", తన నూతన సామాజిక కార్యక్రమం "నాటివో %-% మేక్ దెమ్ షైన్" ప్రారంభించినట్టు ప్రకటించింది. భారతదేశంలోని రైతు కుటుంబాల్లోని పిల్లలకు అభ్యాసన మార్గాలను అందించాలనే ధ్యేయంతో ఈ సామాజిక ప్రభావ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ప్రతి పిల్లవాడు ఎక్కడ జన్మించినా, తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగే అవకాశం పొందాలి అనే విశ్వాసం మీద ఈ కార్యక్రమం ఆధారపడి ఉంది. ఆసక్తిని రగిలించే, అనుభవాత్మకమైన చదువు ద్వారా గ్రామీణ యువతలో ఆత్మవిశ్వాసం, కుతూహలం, నైపుణ్యాలను పెంపొందించడం దీని లక్ష్యం.
గత 15 ఏళ్లుగా, బేయర్ యొక్క ప్రముఖ శిలీంద్రనాశిని బ్రాండ్ 'నాటివో' నాణ్యమైన , నమ్మకమైన, రాజీలేని పంట రక్షణను అందించడం ద్వారా భారత రైతుల విశ్వాసాన్ని గెలుచుకుంది. వేలాది పొలాల్లో "ధాన్యం ప్రకాశించటానికి" సహాయపడటం ద్వారా భారతదేశ రైతుల నమ్మకాన్ని సంపాదించుకుంది. ఈ చొరవతో, నాటివో తన ఉద్దేశ్యాన్ని పంటలకు మించి విస్తరించింది. మెరిసే పంటల నుండి మెరిసే భవిష్యత్తుల దిశగా. రైతుల పట్ల గల గౌరవం వాళ్ల సమాజ అభ్యున్నతికి కట్టుబడిన ఉన్నతమైన నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. ప్రతి నాటివో ప్యాక్ కొనుగోలు చేసినప్పుడు, దాని ద్వారా లభించే కొంత భాగం గ్రామీణ పిల్లల విద్యా అభివృద్ధి స్వావలంబన కోసం వినియోగించబడుతుంది. డిజిటల్ పరిణామం వ్యవసాయ రంగాన్ని వేగంగా మలుస్తున్న ఈ కాలంలో, భారత గ్రామీణ యువత ప్రతిభావంతులుగా, నేర్చుకోవడానికి ఆసక్తిగలవారుగా ఉన్నప్పటికీ, విస్తృతమైన నేర్చుకునే అవకాశాల లోపం ఉంది. 'మేక్ దెమ్ షైన్' ఈ లోటును పూడ్చుతూ విద్య, సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన నాయకత్వాన్ని పెంచే అనుభవ అవకాశాలను కల్పిస్తుంది । తద్వారా యువత పెద్ద కలలు కనడానికి, దృఢంగా ఎదగడానికి ప్రేరణ పొందుతుంది. ఈ కార్యక్రమం ప్రోటోవిలేజ్లో ఇంటిగ్రేటర్ ఫౌండేషన్తో కలసి అమలవుతుంది. గ్రామీణ సమాజాల్లో స్వావలంబనను ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేస్తున్న ఈ సంస్థతో భాగస్వామ్యంలో రెండు వారాల పాటు జరిగే క్రమబద్ధమైన




కార్యక్రమము రూపొందించబడింది. మొట్టమొదటి దశలో 100 మంది గ్రామీణ పిల్లలతో కూడిన మొదటి బ్యాచ్, నైపుణ్యాలు, వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయడానికి రూపొందించబడింది. పాఠ్యాంశాలు పిల్లలను లోపలి నుండి బలోపేతం చేయడంపై దృష్టి పెడతాయి – మొదట అనుసంధానించబడిన అభ్యాసాలు యోగా ద్వారా భావోద్వేగ సమతుల్యత, స్వీయ-అవగాహన కరుణను నిర్మించడం, ఆపై వ్యవసాయం, జీవావరణ శాస్త్రం మరియు వ్యవస్థాపకత వంటి నిజమైన సమాజ సందర్భాలలో ఆచరణాత్మక స్టెమ్ అభ్యాసంతో వారి ఉత్సుకతను విస్తరించడం. చివరగా, స్కేట్బోర్డింగ్ వంటి క్రీడల ద్వారా నాయకత్వం ఆత్మవిశ్వాసం పెంపొందించబడతాయి, పట్టుదల, సృజనాత్మకత స్వీయ వ్యక్తీకరణను ప్రోత్సహిస్తాయి. ఈ కార్యక్రమం విద్యా ప్రతిభ దాటి వ్యక్తిత్వ వికాసం వైపు దృష్టి సారిస్తుంది । ప్రత్యక్ష అనుభవం ద్వారా పిల్లలలోని అంతర్గత సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు ప్రయత్నిస్తుంది. ఉత్తమంగా రాణించిన విద్యార్థులను ప్రోటోవిలేజ్ వార్షిక ప్రదర్శనలో సత్కరించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బలమైన పునాదిని కలిగిన నాటివో, వరి రైతుల మధ్య దీర్ఘకాలిక బంధాన్ని నిర్మించుకుంది. 'మేక్ దెమ్ షైన్' ద్వారా రైతులు తమ సమాజ భవిష్యత్తులో పెట్టుబడి పెట్టే అర్థవంతమైన మార్గం పొందుతున్నారు । ప్రతి కొనుగోలు ఒక నూతన అభ్యాసన ప్రయాణాన్ని ప్రోత్సహిస్తుంది.

# మౌలిక వసతుల కల్పన కు సహకరించాలని జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడేని కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మరియు రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 11: తెలుగు వెలుగు**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని

మంజీరా డైమండ్ హైట్స్, ఎన్టీఆర్ నగర్, కేశవ నగర్, నేతాజీ నగర్, నల్లగండ్ల హుడా కాలనీ ప్రాంతాల్లో సీసీ రోడ్లు తీవ్రంగా దెబ్బతినడం వల్ల స్థానిక ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే కొత్త సీసీ



రోడ్లను వేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇదే విధంగా ఇందిరా నగర్ బంజారా స్మశాన వాటికలో సీసీ రోడ్డు, బర్నింగ్ పాయింట్, లైటింగ్ ఏర్పాటు, మెయిన్ గేట్ నిర్మాణం, బోర్‌వెల్ రిపేర్ వంటి అత్యవసర పనులను కూడా వెంటనే పూర్తి చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. అనంతరం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఓపెన్ జిమ్, లైట్ల ఏర్పాటు, బఫెలో లేక్ బ్యూటిఫికేషన్ వంటి పౌరహిత్య అభివృద్ధి పనుల కోసం జిహెచ్ఎంసి%-%సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు. ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే సానుకూలంగా స్పందిస్తూ, తక్షణ అంచనాలు చేయించి అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై,కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చర్చించారు పెండింగులో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని డిప్యూటీ కమిషనర్ ని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎల్లేష్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ శివ పాలేపు, వైస్ ప్రెసిడెంట్ దేవేంద్ర, జనరల్ సెక్రటరీ శృతి, కల్చరల్ సెక్రటరీ వీనస్, ఇందిరా నగర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి నాయక్, ఉపాధ్యక్షుడు ధనరాజు నాయక్, జనరల్ సెక్రటరీ సంజయ్ నాయక్, ట్రెజరర్ రాజు నాయక్, సీనియర్ నాయకులు తిరుపతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలే సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీని గెలిపిస్తాయి

**– కావడిగుండ్ల సర్పంచ్ అభ్యర్థి బాడిశ లక్ష్మణరావు**

**తెలుగు వెలుగు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కావడిగుండ్ల గ్రామంలోని అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించి నడిపించిన చరిత్ర సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి ఉందని ప్రజా ఉద్యమాలే గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తాయని దొంగ హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని కావడిగుండ్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి బాడిశ లక్ష్మణరావు తెలిపారు. గత 30, 40 సంవత్సరాలుగా అనేక భూ పోరాటాలు, కూలీ పోరాటాలు, అనేక ఉద్యమాలు నిర్మించి ప్రజలను ఏకతాటిపై తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధికర మార్గంలో నడిపించుకున్న చరిత్ర సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి ఉందని, ముఖ్యంగా ఈ ప్రాంతంలో పోడు పోరాటాలు నిర్వహించి, పోడు భూములను ప్రజలకు పంచిన చరిత్ర కేవలం సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీకే ఉందని, ఎక్కడో మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న కావడిగుండ్ల గ్రామాన్ని గ్రామ ప్రజల సహకారంతో రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు వచ్చే విధంగా విశేషమైన కృషి జరిగిందని, ఆ ప్రజా చైతన్యమే పంచాయతీ ఎన్నికలలో సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలే నెరవేర్చలేక ప్రజల ముందు దోషిగా నిలబడాల్సి వచ్చిందని, గ్రామపంచాయతీ స్థాయిలో అనేక దొంగ హామీలు ఇచ్చి ప్రజల మనసు గెలుచుకోవాలి అనుకోవడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. ఇప్పటివరకు ప్రజా సమస్యలలో పాలు పంచుకోలేని వారు, ప్రజల అభివృద్ధిని అడ్డుకున్న వారు ఇప్పుడు అధికారం



కోసం ప్రజలకు ఏదో చేస్తామంటూ ఉచిత హామీలు ఇవ్వడాన్ని ప్రజలు స్వాగతించరన్నారు. ఏజెన్సీలో సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమాలు పోడు పోరాటాల ద్వారా పోడు భూములకు పట్టాలు సాధించుకున్నామన్నారు. పత్తి పంటకు గ్రామ ప్రజల ఉమ్మడి కృషితో గిట్టుబాటు ధర సాధించుకున్న చరిత్ర ఉందన్నారు. ఇలా ఉద్యమాల ద్వారా అనేక విజయాలు కూడా సాధించామన్నారు. గ్రామపంచాయతీ ప్రజలందరూ కూడా క్షేత్రస్థాయిలో ప్రజల కోసం నిలబడే నికార్సైన సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ సర్పంచి అభ్యర్థి బాడిశ లక్ష్మణరావు, వార్డు మెంబర్లను గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**– అల్లిగూడెం సర్పంచ్ అభ్యర్థి నారం దిలీప్ కుమార్**

**తెలుగు వెలుగు న్యూస్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అల్లిగూడెం గ్రామంలో సర్పంచ్ గా గెలిపించండి. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానంటూ అల్లిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నారం దిలీప్ కుమార్ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. విద్యావంతుడు, సేవ భావం కలిగిన నారం దిలీప్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ తరఫున కత్తెర గుర్తుతో పోటీలో ఉన్నారు. తనను గెలిపిస్తే గ్రామంలో ఉన్న అన్ని రకాల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపుతానని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో మమేకమవుతానని, గ్రామంలో తాగునీటి సమస్యలు, దెబ్బతిన్న రహదారులు, డ్రైనేజ్ కాలువలు, విద్యుత్ దీపాల వంటి ప్రాథమిక సౌకర్యాల మెరుగుదలకే తగు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు దిలీప్ కుమార్ హామీ ఇస్తున్నారు. పాత అల్లిగూడెంను పూర్తి స్థాయి అభివృద్ధి గ్రామంగా నిలపడమే లక్ష్యంగా తన ప్రణాళికలు సిద్ధమయ్యాయని, ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లేనని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి ఆయన గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తూ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అభివృద్ధి పనులకు నిధుల సమీకరణ, ప్రభుత్వ పథకాల అమలు, బలహీన వర్గాల సంక్షేమం పై దిలీప్ చేసిన హామీలతో యువత, మహిళలు సానుకూలంగా స్పందిస్తున్నట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నారు. నారం దిలీప్ గెలుపు పాత అల్లిగూడెం అభివృద్ధికి కొత్త మలుపు తీసుకొస్తుందనే నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది. గ్రామ సమస్యలను సమగ్రంగా తెలుసుకుని, ప్రతి వాడలో అభివృద్ధి పనులు చేపడతానని దిలీప్ హామీ ఇస్తున్నారు. పాత అల్లిగూడెం, కొత్త అల్లిగూడెం, మధ్య అల్లిగూడెం గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి విద్యావంతుడు నారం దిలీప్ కుమార్ ను గెలిపించాలని వారు కోరుతున్నారు.

# గ్రామ అభివృద్ధికి ఓటెయ్యండి ఆదరించండి

**– స్వతంత్ర అభ్యర్థి బుడిగే జాంగిర్ ఉంగరం గుర్తుకు ఓటెయ్యండి**
**– 9 వ వార్డు నెంబర్ హేమలత ను గ్యాస్ పొయ్యి గుర్తుకి ఓటు వేసి గెలిపించండి**
**– అభివృద్ధికి ఓటెయ్యండి**

**కొమురవెల్లి 11 తెలుగు వెలుగు :**





కొమురవెల్లి మండలంలోని గురువన్నపేట గ్రామంలో 9వ వార్డు మెంబర్ అభ్యర్థి మరాటి హేమలతను గెలిపించాలని కోరారు. గ్రామంలో అభివృద్ధి, వార్డు అభివృద్ధి పనులు చేస్తానని హేమలత హామీ ఇచ్చారు. గ్రామ సమస్యలు తీర్చాలంటే గ్రామ అభివృద్ధికి పట్టం కట్టాలని గ్రామ సర్పంచ్ అభ్యర్థి బుడిగే జాంగిర్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. గ్రామ అభివృద్ధి జరగాలంటే నిస్వార్థంగా పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. స్వతంత్ర అభ్యర్థి అయిన బుడిగ జాంగిర్ను ఎన్నుకుని గ్రామ అభివృద్ధికి పాటుపడాలని గ్రామ ప్రజలందరినీ 9 వ వార్డు హేమలత అభ్యర్థిని గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సర్పంచి అభ్యర్థి బుడిగె జహంగీర్ ఉంగరం గుర్తుకు, 9వ వార్డు మెంబర్ హేమలత గ్యాస్ పై గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకున్న నమ్మకాన్ని ఓటు బ్యాంకుగా మలుచుకోవాలి : ఎమ్మెల్యే జారే

**తెలుగు వెలుగు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట, మల్కారం, రాచూరుపల్లి, పెద్దగొల్లగూడెం గండుగులపల్లి గ్రామపంచాయతీలలో జరగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విస్తృత పర్యటన చేపట్టి ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులతో మమేకమై అభ్యర్థుల విజయానికి అవసరమైన వ్యూహాలు బలాలు బలహీనతలు ప్రజలకు చేరువ అవ్వాల్సిన అంశాలపై సూచనలు చేసారు. ప్రజలు అభివృద్ధి పట్ల నమ్మకంగా ఉన్నారని ఆ నమ్మకాన్ని ఓటు బ్యాంకు గా మలుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల విభజన సమతుల్యంగా జరగలేదు.... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్‌పల్లి, డిసెంబర్ 11: తెలుగు వెలుగు**





గురువారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గం కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిహెచ్ఎంసి డివిజన్లు 300 కావడంతో కూకట్పల్లి నియోజకవర్గం లోని డివిజన్ల విభజన సమతుల్యంగా జరగలేదని,అంతేకాకుండా నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్లు మరియు పరిధులు వేరే నియోజకవర్గానికి చేరడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ విధంగా జరగడం వల్ల అభివృద్ధి విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటామని అందువల్ల ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ కార్పొరేషన్లు పక్క నియోజకవర్గంలోకి వెళ్లకుండా సమతుల్యంగా చేయాలని ప్రభుత్వానికి సూచించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్లతో చర్చించి సిఫార్సులు ఏమన్నా ఉంటే ప్రభుత్వానికి సమర్పించే విధంగా చర్యలు తీసుకుందామని నిర్ణయించారు. ఒక కుకట్పల్లి నియోజకవర్గంలోనే కాకుండా మిగతా అన్ని ప్రదేశాల్లో కూడా ఈ విధంగానే డివిజన్లు విభజించడం వల్ల రాబోయే రోజుల్లో అభివృద్ధికి ఆ టంకాలు కలుగుతాయని మరొకసారి సమీక్షించి డివిజన్లు సమతుల్యంగా విభజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సభియా గౌసిద్దీన్,పగుడాల శిరీష బాబురావు ,మందడి శ్రీనివాసరావు , మహేశ్వరి శ్రీహరి,మాజీ కార్పొరేటర్లు తుము శ్రావణ్ కుమార్, పగు డాల బాబురావు,డివిజన్ అధ్యక్షులు ,సెక్రెటరీలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఓటేద్దాం ప్రగతి బాటలో నడుద్దాం

- అభివృద్ధి శంఖారావం రేపోనిలో ప్రగతి పర్వం!
- కాంగ్రెస్ నాయకుడు పొద్దుటూరు చంద్రమోహన్

**దంతాలపల్లిబీడిసెంబర్ 11( తెలుగు వెలుగు )**



గత 24 నెలల్లో ప్రజా పాలన ప్రభుత్వం సాధించిన అద్భుతమైన అభివృద్ధి ప్రగతిని, మరియు కాంగ్రెస్ నాయకత్వంలో రాబోయే స్వర్ణయుగాన్ని సగర్వంగా ప్రకటిస్తున్నాం కాంగ్రెస్ పార్టీనాయకుడు ప్రొద్దుటూరు చంద్ర మోహన్ మాట్లాడుతూ

24 నెలల విజయాలు మాటలు కాదు, చేతలతో చూపించాం రైతు సంక్షేమం రైతు రాజు కావాలనే లక్ష్యం మాది.రుణ విముక్తి 182 మంది రైతు కుటుంబాలకు పూర్తి రుణమాఫీ! ఆర్థిక భారం నుండి విముక్తి కల్పించబడింది. సకాలంలో నిధులు రైతు భరోసా, బోనస్ నిధుల పంపిణీలో ఏమాత్రం ఆలస్యం లేకుండా నేరుగా ఖాతాల్లో జమచేయడం జరిగింది

కొత్త బజారుకు కొత్త విద్యుత్ లైన్. వ్యవసాయ అవసరాల కోసం గ్రామానికి 3 ట్రాన్స్‌ఫార్మర్లు (2 చిన్నవి, 1 పెద్దది) ఏర్పాటు. సామాజిక భద్రత ప్రతి కుటుంబానికి భరోసా ఇందిరమ్మ ఇల్లు మొట్టమొదటి దశలో 35 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు. గ్రామంలోని 430 ఇళ్లలో 400 ఇళ్లకు ఉచిత కరెంట్ ప్రయోజనం! మహిళా శక్తి పథకం కింద గ్రామంలోని 2000 ఓటర్లలో సుమారు 1200 మంది మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం! గ్యాస్ సబ్సిడీ: 75% కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఏ హామీ లేకున్నా 170 కొత్త రేషన్ కార్డులు మంజూరు! ఎవరి ఒత్తిడి లేకుండా అర్హులందరికీ ఆహార భద్రత కల్పించబడింది. సన్న బియ్యం నిరంతర సరఫరా. ఐమాక్స్ రోడ్ లైటింగ్ ఎమ్మెల్యే డా. రామచంద్ర నాయక్ ప్రత్యేక చొరవతో ఐమాక్స్ స్ట్రీట్ లైట్ల కోసం 4,60,000 ప్రత్యేక నిధుల కేటాయింపు. సీఎం రిలీఫ్ ఫండ్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, కష్టాల్లో ఉన్న 60 కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం. ఉత్తమ విద్య పిల్లలకు గురుకుల పాఠశాలల్లో సీట్లు కేటాయింపు. జారిగయి రేపోని గ్రామంలో స్థానిక ఎన్నికల తర్వాత (2026 ఆర్థిక సంవత్సరం నుంచి) ఈ ప్రణాళికలు యుద్ధ ప్రాతిపదికన అమలు గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడుతుంది. కొత్త పెన్షన్ల మంజూరీతో పాటు, ప్రస్తుత పెన్షన్లు రెట్టింపు చేయబడతాయి. వృద్ధులకు పూర్తి భద్రత. మహాలక్ష్మి పథకం అర్హులైన ప్రతి మహిళకు నెలకు ?2,500 ఆర్థిక సహాయం అందించి, మహిళా సాధికారతకు బాటలు. ప్రత్యేక అభివృద్ధి నిధులు రేపోని గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయింపు. మా అభ్యర్థే మీ అభివృద్ధికి చిరునామా! కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బేతమల్ల జయరాజ్ అభివృద్ధిని, సంక్షేమాన్ని నిరంతరం అందించే ప్రజా పాలన ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయడానికి... గ్రామ అభివృద్ధి కోసం 'కత్తెర' గుర్తుకు ఓటు వేసి, బేతమల్ల జయరాజ్ భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా గ్రామ ప్రజలను తెలియజేశారు

# మర్కుక్ మండల్ సర్పంచ్ గా బి. రాణి మల్లేష్

**మర్కుక్ డిసెంబర్ 11 తెలుగు వెలుగు :**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల్ సర్పంచ్ గా బి ఆర్ యస్ పార్టీ బలపర్చిన బి. రాణి మల్లేష్ కుర్మా గణ విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తాననూ గెలిపించిన మార్కుక్ ప్రజలకు ఎల్లవేళలా తోడుగా ఉంటానుని సంతోషం వెక్తం చేశారు.




# మొహమ్మద్ సిరాజ్ తో హైదరాబాద్ లో ఫ్యాన్ మీట్, గ్రీట్ ను నిర్వహించిన స్కెచర్స్..

- తొలిసారి తమ బ్రాండ్ అంబాసిడర్ మొహమ్మద్ సిరాజ్ తో గ్రాండ్ గా నిర్వహించిన స్కెచర్స్ ..

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 11: తెలుగు వెలుగు**

ది కంఫర్ట్ టెక్నాలజీ కంపెనీ, స్కెచర్స్, హైదరాబాద్ లో ని శరత్ సిటీ క్యాపిటల్ మాల్లో భారతదేశపు ఫాస్ట్ బౌలింగ్ సంచలనం మొహమ్మద్ సిరాజ్ తో ప్రత్యేకమైన, అత్యంత ఉత్సాహపూరితమైన ఫ్యాన్ ఈవెంట్ ను నిర్వహించింది. ఈ బ్రాండ్ మొట్టమొదటి సారిగా తమ బ్రాండ్ ప్రచార కర్త మొహమ్మద్ సిరాజ్ స్వస్థలంలో ఫ్యాన్ మీట్ , గ్రీట్ ను నిర్వహిస్తున్న సందర్భంగా, ఈ కార్యక్రమం అభిమానులకు తమ స్థానిక హీరోతో కనెక్ట్ అవ్వడానికి, అతనితో సంభాషించటానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందించింది. భారతదేశపు అత్యంత భయంకరమైన పేసర్లలో ఒకరిగా, క్రికెట్ ఐకాన్ గా మారడానికి అతని ప్రయాణాన్ని వేడుక జరుపుకుంది.భారతదేశంలో ఎక్కువగా ఆరాధించబడుతున్న క్రికెట్ ఐకాన్లలో ఒకరిగా మారిన ఏస్ పేసర్ తో ముచ్చటించటానికి అభిమానులు భారీ సంఖ్యలో వచ్చారు. ఈ కార్యక్రమంలో హాజరైన వారు సిరాజ్ తో కనెక్ట్ అవ్వడానికి, సరదా సవాళ్లలో పాల్గొనడానికి ఈ సందర్భం కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన శక్తివంతమైన, చిరస్మరణీయ అనుభవంలో భాగం కావడానికి అవకాశం కల్పించింది. ఈ వాతావరణం అత్యంత ఉత్సాహపూరితంగా మారింది, అభిమానుల పట్ల సిరాజ్ చూపే గౌరవం, ఉత్సాహాన్ని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమం గురించి స్కెచర్స్ సౌత్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ సిఇఒ రాహుల్ విరా మాట్లాడుతూ, "హైదరాబాద్ కు మొహమ్మద్ సిరాజ్ తో ప్రత్యేక అనుబంధం ఉంది, నేటి కార్యక్రమం ఆ బంధాన్ని వేడుక జరుపుకుంది. స్కెచర్స్ కుటుంబంలో భాగంగా, మా బ్రాండ్ అంబాసిడర్ గా హైదరాబాద్ కు చెందిన స్పీడ్‌స్టర్ మొహమ్మద్ సిరాజ్ ఉండటం మాకు చాలా ఆనందంగా ఉంది. అతని శక్తి, నిబద్ధత మరియు స్ఫూర్తిదాయకమైన ప్రయాణం స్కెచర్స్ దేనిని సూచిస్తుందో దానికి సరిగ్గా సరిపోతుంది. ఈ మీట్, గ్రీట్ అభిమానులు అతనిని కలుసుకోవటానికి, ఆవిష్కరణలను సాటిలేని సౌకర్యంతో స్కెచర్స్ కలిపే మా తాజా ప్రదర్శన ఆధారిత కలెక్షన్ లను అన్వేషించడానికి ఒక గొప్ప అవకాశం" అని అన్నారు.స్కెచర్స్ కుటుంబంలో చేరడం తన సంతోషాన్ని మొహమ్మద్ పట్ల సిరాజ్ పంచుకుంటూ .. హైదరాబాద్ నా ఇల్లు ఇక్కడ అభిమానులను కలవడం ఎల్లప్పుడూ చాలా ప్రత్యేకమైనది. స్కెచర్స్ తో భాగస్వామ్యం చేసుకోవటం నాకు చాలా



సంతోషంగా ఉంది. ఇది సౌకర్యం, పనితీరు, ప్రామాణికతను ప్రతిబింబించే బ్రాండ్. ఈ కార్యక్రమం ఆత్మీయత ,ఉత్సాహంతో నిండి ఉంది. ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరు చూపుతున్న ప్రేమ. అందిస్తోన్న మద్దతుకు నేను కృతజ్ఞుడను. స్కెచర్స్ కుటుంబం, నా అభిమానులతో మరిన్ని చిరస్మరణీయ క్షణాలను పొందాలని నేను ఎదురు చూస్తున్నాను" అని అన్నారు.శరత్ సిటీ క్యాపిటల్ మాల్లో లోయర్ గ్రౌండ్ ఫ్లోర్లోని స్కెచర్స్ స్టోర్, ఇప్పుడు 5500 చదరపు అడుగుల ఏ ం గ్రేడ్ స్థలంలో ఉంది. గత సంవత్సరం పునరుద్ధరించబడి, తిరిగి ప్రారంభించబడింది. నిరంతరం పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్ తర్వాత ఈ అప్‌గ్రేడ్ వచ్చింది. విస్తృతమైన, మరింత లీనమయ్యే రిటైల్ అనుభవాన్ని అందించడానికి బ్రాండ్ దాని మునుపటి 1800 చదరపు అడుగుల ఫార్మాట్ నుండి విస్తరించడానికి ప్రేరేపించబడింది. నేడు, ఈ స్టోర్ స్కెచర్స్ సిగ్నేచర్ కంఫర్ట్ టెక్నాలజీతో కూడిన బ్రాండ్ యొక్క విస్తృతశ్రేణి జీవనశైలి, పనితీరు కలెక్షన్ లను ప్రదర్శిస్తుంది.హాజరైనవారు పరుగు, నడక, శిక్షణ, స్పోర్ట్స్ స్పెషాలిటీ, జీవనశైలి విభాగాలలో స్కెచర్స్ యొక్క తాజా కలెక్షన్ లను ప్రత్యేకంగా వీక్షించే అవకాశం కూడా పొందారు. ఇందులో రోజువారీ పనితీరు కోసం రూపొందించబడిన అధునాతన కంఫర్ట్ టెక్నాలజీ సైతం వుంది. ఈ స్టోర్ పురుషులు, మహిళలు, పిల్లల కోసం విస్తృతమైన కలెక్షన్ అందిస్తుంది. ఇది పాదరక్షలు, దుస్తులు, ఉపకరణాలలో సరికొత్త ఆవిష్కరణలు, డిజైన్లను ఒకచోట చేర్చుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు.

# పార్టీ కార్యాలయం హేమదుర్గా భవన్లో ఎన్ ఎస్ యు ఐ నాయకురాళ్లతో సమావేశం నిర్వహించిన బండి రమేష్

**కూకట్‌పల్లి, డిసెంబర్ 11: తెలుగు వెలుగు**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో పార్టీ గెలుపు మరియు గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ మరింత పెరుగుతోందని టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని 15 డివిజన్లను కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రేటర్ పరిధిలోని డివిజన్ల పునర్విభజన నేపథ్యంలో వాటి పేర్ల మార్పుపై మరియు నైసర్గిగా స్వరూప%శీ% మార్పుపై అయన గురువారం కూకట్పల్లి నియోజవర్గ పార్టీ కార్యాలయం హేమదుర్గా భవన్లో బ్లాక్



డివిజన్ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ మహిళా విభాగం నాయకురాళ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆయా డివిజన్లో పార్టీ నాయకుల అభిప్రాయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు, కాగా డివిజన్ పేర్లను నైసర్గిక స్వరూపాన్ని మార్చాల్సిన అవసరం లేదన్న అభిప్రాయం మెజార్టీ నాయకుల నుండి వెలువడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలకు మేలు జరిగేలా విద్యా వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు .రాష్ట్రంలో పాలన పరుగులు పెడుతుంది అన్నారు.డివిజన్ల గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు ఈరోజు నుంచే పని ప్రారంభించాలని రమేష్ సూచించారు.నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మరియు డివిజన్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, , డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు, మైనారిటీ నాయకులు, %ంఎ% సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాగారంను రెండు కార్పొరేటర్ డివిజన్లుగా ఏర్పాటు చేయాలి

- మాజీ చైర్మన్ చంద్రారెడ్డి

**నాగారం, డిసెంబర్ 11,తెలుగు వెలుగు:**

నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం జీహెచ్ఎంసి వార్డుల పునర్విభజనపై సమావేశం ఏర్పాటు చేయబడింది. అనంతరం ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ.. జీహెచ్ఎంసి ప్రస్తుత విభజన చేసిన విధానం పూర్తిగా అసంబద్ధంగా ఉందని తీవ్రంగా విమర్శించారు. సుమారు 70,000 మంది జనాభాతో ఓట్ల కలిగిన డివిజన్‌ను ఒకే ఒక్క కార్పొరేటర్ డివిజన్ గా ఏర్పాటు చేయడం ఎలా సమర్థవంతంగా పర్యటించగలడని ప్రశ్నించారు. రెవెన్యూ పరంగా కూడా విస్తీర్ణం భారీగా ఉండటంతో, ఇటువంటి పరిస్థితుల్లో నాగారం మున్సిపల్ ను రెండు డివిజన్లుగా విభజించాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. అలాగే, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎంకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ..




పాతబస్తీలో ఒక్కో డివిజన్‌ను కేవలం 20,000 ఓట్లతో ఏర్పాటు చేయగా, శివారు మున్సిపాలిటీల్లో మాత్రం 50,000 నుండి 80,000 ఓట్లతో ఒకే డివిజన్ ఏర్పాటు చేయడం ఎక్కడ తెలుగు వెలుగు అని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ అన్యాయమైన విభజనను వ్యతిరేకిస్తూ రాబోయే రోజుల్లో తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడతామని, ప్రజల్లో చైతన్యం పెంచి ఈ విభజనను అంగీకరించబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు మునిగంటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం శ్యాంసుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దవరంలక్ష్మి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు రామారం బాలేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు బుధవారం వేణు, నక్క కిషోర్ గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహనలో అధికారులు మారినా హాస్టల్ వ్యవస్థ మాత్రం మారడం లేదు

**– మల్యాల రాకేష్, ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి**

**డిసెంబర్ 11,తెలుగు వెలుగు):** శాతవాహన యూనివర్సిటీ హాస్టళ్ల పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతున్నా, అధికారులు మారినా వ్యవస్థ మాత్రం కదలికే లేకపోవడం విద్యార్థుల్లో ఆగ్రహం రేపుతోంది. యూనివర్సిటీ స్థాపన నుంచి వెంటాడుతున్న సమస్యలు ఇప్పటికీ అలాగే కొనసాగుతుండటం విచారకరమని మల్యాల రాకేష్ మండిపడ్డారు.రెగ్యులర్ వైస్ ఛాన్స్లర్ వచ్చినా హాస్టళ్లలో మౌలిక సదుపాయాల లోపం తగ్గకపోవడం, మెస్‌లో జరుగుతున్న అక్రమాలపై అధికారులు నోరుమెదపకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. విద్యార్థులు ప్రశ్నిస్తే వారినే టార్గెట్ చేస్తూ బెదిరించడం అసహ్యకరమన్నారు.యూనివర్సిటీలో పైస్థాయి పదవుల్లో మార్పులు జరిగితేనేగాని బాయ్స్ హాస్టల్ వార్డెన్ మాత్రం అఘోషిత అధికారి లా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని రాకేష్ ఆరోపించారు. మెస్‌పై మొత్తం ఆధిపత్యం చెలాయిస్తూ, విద్యార్థులపట్ల దురుసుగా ప్రవర్తించడం సాధారణమైందన్నారు.గ్రంథాలయంలో కనీస వసతులు లేకపోవడం, చదువుకోడానికి సరైన వాతావరణం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి మరింత ఇబ్బంది కలిగేలా లైబ్రరీని అకారణంగా మూసివేయడం యూనివర్సిటీ నిర్ణయాలపై ప్రశ్నార్థకం మిగులుస్తోందన్నారు.హాస్టల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, విద్యార్థుల సమస్యలపై అధికారులు సీరియస్‌గా స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేవంటే యూనివర్సిటీ ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు దిగుతామని



హెచ్చరించారు.

# వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలో

## కూటమి నేతలతో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**డిసెంబర్ 11,(తెలుగు వెలుగు):** వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో నిర్వహించిన గ్రాండ్ సెమీ క్రిస్మస్ కార్యక్రమం ఘనంగా జరిగింది వీరులపాడు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నేతలు స్థానిక ప్రజాప్రతినిధులు పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం శాంతి ప్రేమ సేవ సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు సమాజంలో ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో స్నేహభావంతో ముందుకు సాగాలన్నారు జీసస్ క్రీస్తు బోధనలు ప్రతి మనిషికి మార్గదర్శకంగా ఉంటాయని వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు క్రిస్మస్ సందేశాన్ని అందించి ప్రజలలో శాంతి ఐక్యత మానవ సేవల అవసరాన్ని వివరించారు అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గ్రామ ప్రజల అభ్యున్నతికై దేవుని ఆశీర్వాదం కోరారు కార్యక్రమంలో కూటమి నేతలు క్రిస్టియన్ సంఘ పెద్దలు గ్రామ నాయకులు మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు పాస్టర్స్ ఫెలోషిప్ తరపున ఎమ్మెల్యే సౌమ్య శాలువా కప్పి సన్మానం నిర్వహించారు

# పారిశుద్ధ్యానికి మరింత బలం నందిగామలో కొత్త డస్ట్‌బిన్‌ల పంపిణీ ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే

## తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి మున్సిపల్ కమిషనర్ లోవరాజు పాల్గొన్నారు

**డిసెంబర్ 11,(తెలుగు వెలుగు):** పట్టణ పరిశుభ్రత కోసం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చొరవ పారిశుద్ధ్య కార్మికులకు తడి పొడి చెత్త డస్ట్‌బిన్స్ అందజేత నందిగామ పురపాలక సంఘం పరిధిలో పట్టణ పరిశుభ్రతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో పారిశుద్ధ్య విభాగానికి అవసరమైన కొత్త తడి పొడి చెత్త డస్ట్‌బిన్‌లను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి మున్సిపల్ కమిషనర్ మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు పట్టణ ప్రజల స్థాయిలో చెత్త వేరు వేరు చేయించే అలవాటును పెంపొందించేందుకు అలాగే పారిశుద్ధ్య కార్మికుల పనిభారం తగ్గించేందుకు ఈ కొత్త డస్ట్‌బిన్లు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు పర్యావరణ పరిరక్షణకు శుభ్రమైన నందిగామ నిర్మాణానికి పురపాలక సంఘం సిబ్బంది ప్రజలు కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పట్టణ శుభ్రత కోసం వారు చేస్తున్న కృషిని మెచ్చుకుంటూ ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలు




రక్షణ సామగ్రి అందజేస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో పురపాలక చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి కమిషనర్ కౌన్సిలర్లు కూటమి నాయకులు పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న బానోత్ అనూష

**– పొంగులేటి ఆశీర్వాదంతో గెలిచి తీరుతాం అభివృద్ధి కొనసాగిస్తాం**



**డిసెంబర్ 11,(తెలుగు వెలుగు):** చుంచుపల్లి :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామపంచాయతీలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ఊపందుకున్నాయి 40 సంవత్సరాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చందు నాయక్ కుమార్తె కుమారి బానోత్ అనూష సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో నిలిచారు విద్యావంతురాలైన అనూష తండ్రి ఆశయాన్ని నెరవేర్చాలని సంకల్పంతో సర్పంచ్ అభ్యర్థిగా మంత్రి పొంగులేటి ఆశీర్వాదంతో బరిలోకి దిగారు. కుమారి అనుష మీడియాతో మాట్లాడుతూ ప్రజా సేవ చేసే అదృష్టం కాంగ్రెస్ పార్టీ ద్వారా నాకు లభించిందని అట్టి అవకాశాన్ని సద్వినియోగపరచుకుంటానని ప్రతి గడపగడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారని సానుకూలంగా కాంగ్రెస్ వైపు గౌతమ్ పూర్ ప్రజలు. యువ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని స్పష్టంగా అర్థం అవుతుందని కచ్చితంగా గౌతమ్ పూర్ కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు గురువారం ఇంటింటి ప్రచారంలో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు విస్తృతంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించిన గౌతమ్ పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కుమారి అనూష ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ రసూల్. పొన్నాల నారాయణ. భూక్య చందర్. భూక్య పద్మావతి ఎడపల్లి అనిత. కొల్లిపాక సత్యనారాయణ. సౌమ్య. నీల. చందులాల్. ఆఫ్రిన్. బన్నీ. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌతమ్ పూర్ ఇన్చార్జి తలుగు అనిల్ సుబ్బారెడ్డి అబ్బులు కాంపెల్లి శీను గోపి కుమార్ రవీందర్ శంకర్ కరుణాకర్ నరసయ్య శీను రాధాకృష్ణ భీముడు తదితర కాంగ్రెస్ అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పర్యటనలతో

## గ్రామాల్లో చురుకైన రాజకీయ వేడి

**డిసెంబర్ 11, (తెలుగు వెలుగు):** వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గురువారం వివిధ మండలాల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీలో చైతన్యం నింపారు. ఆత్మకూరు, కామారం, ఎల్కతుర్తి, కమలాపురం మండలాల్లో జరిగిన చేరికలు, ప్రచారాలు, పోలింగ్ పరిశీలనలతో రోజు మొత్తం సందడిగా సాగింది. ఆత్మకూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పరికిరాల రాము, బయ్య మహేందర్‌లు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టుబడి ఉందని, గ్రామ ప్రజల సంక్షేమం కోసం కలిసి పనిచేయాలని కొత్తగా చేరిన నాయకులు తెలిపారు. ఆత్మకూరులో కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి పర్వతగిరి మహేశ్వరి గెలుపు కోసం గడప గడప ప్రచారంలో పాల్గొన్న ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, గౌడ సంఘం నాయకులతో ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించారు. కామారం గ్రామంలో పార్టీ సర్పంచి అభ్యర్థి లక్కర్సు రజిత%–%రాజు విజయం కోసం ప్రజల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన, కాంగ్రెస్ సర్పంచి అభ్యర్థి మెతుకూరి శ్రీకాంత్ రెడ్డితో కలిసి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. కమలాపురం మండలంలోని అంబాల, శ్రీరాములపల్లి పోలింగ్ స్టేషన్లను కూడా పర్యటించిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, అభ్యర్థులు జెర్రిపోతుల బిక్షపతి, దేశిని మౌనికలను



కలిసి ఓటర్ల రద్దీ, పోలింగ్ పరిస్థితులపై సమీక్షించారు. రోజంతా చేసిన పర్యటనల్లో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనరల్ స్థానాలలో బీసీ లను గెలిపించండి

**– బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

**డిసెంబర్ 11,తెలుగు వెలుగు**



నర్సంపేట: గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. అదేవిధంగా జనరల్ స్థానాలలో బీసీ సర్పంచులుగా పోటీ చేస్తున్న వారిని బీసీలంతా ఒక్కటై ఐకమత్యంతో బీసీ అభ్యర్థులకు ఓటేసి అత్యధిక స్థానాలలో గెలిపించుకొని బీసీల రాజకీయ చైతన్యం చాటి చెప్పాలని కోరడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ద్వారా బీసీలకు రాజకీయంగా రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5,380 సర్పంచ్ స్థానాలు దక్కేవని అన్నారు. అలా కాకుండా జీవో నెంబర్ 46 ద్వారా బీసీ రిజర్వేషన్లు 17 శాతానికి తగ్గించి మోసం చేసిందని ఆరోపించారు. బీసీలకు రావాల్సిన 3,400 బీసీ రిజర్వ్ స్థానాలను జనరల్ స్థానాలుగా మార్చారన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలు కావాలన్నా, బీసీ ల తలరాతలు మారాలన్నా బీసీల ఓటు బీసీలకే వేసుకొని "ఓటు మనదే... సీటు మనదే...అనే నినాదంతో సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత బీసీ లపై ఉందని అన్నారు.

# బీ ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి

**– మాజీ జెడ్పిటిసి:సున్నం నాగమణి మాజీ జెడ్పిటిసి**



**డిసెంబర్ 11,తెలుగు వెలుగు**

బీ ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన గుజ్జ చంద్రమ్మ కోయ రంగాపురం పంచాయతీ సర్పంచి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న ములకలపల్లి మాజీ జడ్పీటీసి సున్నం నాగమణి %ఽ% బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు ,మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మందపాటి రాజ మోహన్ రెడ్డి లి అశ్వారావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట మండల పరిధిలో కోయ రంగాపురం గ్రామ పంచాయతీ సర్పంచి గుజ్జ చంద్రమ్మ,కత్తెర, గుర్తుకు ఓటు వేయాలని , కోయ రంగాపురం, ఒడ్డు రంగాపురం, మేకల బండ, రమణక్కపేట, గుంటి మడుగు, మరియు ఖమ్మంపాడు గ్రామాలలో ప్రచారం చేసిన సున్నం నాగమణి మాజీ జడ్పీటీసి , మందపాటి రాజమోహన్ రెడ్డి మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు , కురసం వెంకటేశ్వర్లు, దేరంగుల దుర్గయ్య , చిచ్చుడు సీతారాముడు , గుజ్జ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సి ఐ ఆంజనేయులు

**– ఆర్.ఆంజనేయులు,కీసర పిఎస్ ఇన్స్పెక్టర్**

**కీసర డిసెంబర్ 11తెలుగు వెలుగు**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో కొనసాగుతున్న ఆరు వారాల "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రచారంలో భాగంగా గురువారం "స్కాం సే బచో" థీమ్‌పై సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంను కీసర పిఎస్ ఇన్స్పెక్టర్ ఆర్.ఆంజనేయులు,ఎస్ ఐ హరి ప్రసాద్, సిబ్బందితో కలిసి కీసరలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొనగా, ఈ అవగాహన సెషన్ లో విద్యార్దులకు డిజిటల్ అరెస్ట్, సెక్స్టార్షన్, బ్లాక్‌మెయిలింగ్, సైబర్ స్లేవరీ వంటి సైబర్ నేరాల రూపాలు, అవి ఎలా జరుగుతాయి, వాటి నుండి ఎలా రక్షించుకోవాలన్న విషయాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న విద్యార్థులందరూ సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేపించి, అదేవిధంగా, ఏదైనా సైబర్ నేరానికి గురైన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 లేదా అధికారిక పోర్టల్ www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలనిఆర్కపల్లి ఆంజనేయులు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,కీసర పోలీస్ స్టేషన్ రాచకొండ, సూచించారు.





తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శుక్రవారం డిసెంబర్ 12 2025

# వార్డ్ నెంబర్ కోసం బరిలో దిగిన భార్య భర్త..

**డిసెంబర్ 11,తెలుగు వెలుగు**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని దేవనపల్లి గ్రామంలో ఎన్నికల్లో బరిలో దిగిన భార్య భర్త భార్య మాలవత్ యశోద తొలిసారి వార్డ్ నెంబర్ కోసం ఆరోవాడుతోని పోటీ చేయడం జరుగుతుందని యశోద తెలిపారు భర్త ఎనిమిదో వార్డ్ తోని ఎన్నికల్లో ఒకే ఇంట్లో భార్య భర్తలు వార్డ్ నెంబర్ గా పోటీ చేయడం గ్రామంలో చర్చ విషయంగా మారింది మాలవత్ రమేష్ నన్ను గెలిపిస్తే గ్రామంలో గెలిచిన సర్పంచ్ తో కలిసి



గ్రామ అభివృద్ధి చేపడతానని గ్రామ ఓటర్లకు హామీ ఇచ్చారు.వార్డ్ నెంబర్ కి పోటీ చేస్తున్న ఎన్నికల పోటీకి దిగిన భార్యాభర్తలు మాలావత్ యశోద ఆరో వార్డు మాలవత రమేష్ 8 వార్డు గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే నా వార్డు అభివృద్ధికి నా అంతు సాయం చేస్తానని వాడు ఓటర్లకు హామీ ఇచ్చారు. ఎప్పుడు ఏ టైం అయినా ప్రజల్లో అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

# తడి హిప్పర్గ యువ నాయకత్వానికి మద్దతు..

**డిసెంబర్ 11,తెలుగు వెలుగు**

కామారెడ్డి జిల్లా: మద్నూర్ మండలం తడి హిప్పర్గ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో యువ అభ్యర్థి .అశ్విని సుదర్శన్ కంకర్నె. తన ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న ఆయన, కుల సంఘాల పెద్దలు, మహిళలు, యువతను కలుస్తూ తమ అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. విజయం సాధించిన పక్షంలో గ్రామంలోని తాగునీటి సమస్యలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతానికి తక్షణ ప్రాధాన్యత ఇస్తానని అశ్విని హామీ ఇచ్చారు. తమకు కేటాయించిన ఉంగరము గుర్తు పై ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు. అశ్వినికో వస్తున్న మద్దతు చూస్తుంటే, తడి హిప్పర్గలో అభివృద్ధి శకం ప్రారంభం కావడం ఖాయమని స్థానికులు చెబుతున్నారు.



# బాబా పూర్ గ్రామ సర్పంచ్ కీ పోటీ చేస్తున్న సూర్జిల్..

**డిసెంబర్ 11,తెలుగు వెలుగు**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలో ని బాబా పూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మ సూర్జిల్ గత ఐదు సంవత్సరాల నుంచి గ్రామ అభివృద్ధికి కృషి చేసిన ఎన్నో పనులు చేపించిన ఇప్పుడు బాబా పూర్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు బి.ఆర్.ఎస్. పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలో ఉన్నారు బాబా పూర్ గ్రామానికి సేవ చేయాలని ఉద్దేశంతో బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆశీర్వాదం గ్రామ సర్పంచ్ గా పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యే సాయంతో గ్రామాల్లో ఉన్న సమస్యలు తీర్చిదిద్దుతానని ప్రజలకి హామీ ఇచ్చారు. ముఖ్యంగా తాగునీటి సమస్య గటీర్ల సమస్య ఏ పని అయినా ఎమ్మెల్యే తో కలిసి గ్రామ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బాబాపూర్ గ్రామ ప్రజలకు గత ఐదు సంవత్సరాలు అందుబాటులో ఉండి ఏ కుల భేద అనకుండా ప్రతి ఒక్కలు కలిసి నా అంతు సాయం చేసిన కాబట్టి నా గ్రామ ప్రజలకు ఇంకా సేవ చేయాలని భావించి గ్రామ సర్పంచ్ గా మీ ముందు వస్తున్నాను మీరు కత్తెర గుర్తుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని నమ్మికం తోనే నేను సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నాను మీ యొక్క ఓటు నీతి నిజాయితీ తో పని చేసే వ్యక్తికి ఓటు వేస్తారని మీ ముందుకి వచ్చాను నేను మీ అభిమాని సేవకుడు మా సూర్జిల్ డిసెంబర్ 17 తారీకు నాడు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్న



# ఉత్తమ రైతు డాక్టర్ రాఘవేంద్ర రెడ్డిని సన్మానించన సితార వెంకటేశ్వర్లు

**డిసెంబర్ 11,తెలుగు వెలుగు**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో గల రాఘవేంద్ర హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి గారికి హైదరాబాదులో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఆర్గానిక్ పంటలు పండించినందుకు గాను ఉత్తమ రైతు అవార్డు అందుకున్నందుకు పెబ్బేరు పట్టణానికి చెందిన సితార టైలర్ యజమాని,శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు గారు గురువారం రోజు శాలువా కప్పి తిరుమల దేవస్థానానికి చెందిన , నూతన సంవత్సర 2026 డైరిని అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.



# నర్సయ్య సార్ కు రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ “సేవ రత్న” అవార్డు ప్రధానం..!

- నర్సయ్య సార్ కు గవర్నర్ విష్ణుదేవ్ వర్మ ప్రశంసలు..
- వయోవృద్ధుల సేవలో తరిస్తున్న మల్లుగారికి దక్కిన గౌరవం
- అనాధ వృద్ధుల ఆత్మబంధువు నర్సయ్య గౌడ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి.
- రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ

**డిసెంబర్ 11, తెలుగు వెలుగు**

అనాధ వృద్ధుల ఆత్మబంధువు నర్సయ్య గౌడ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని,సొంత ఇంటిలో 20 సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం తీసుకోకుండా “మా అనాధ అభాగ్యుల వృద్ధాశ్రమం” నెలకొల్పి నడిపిస్తూ అనాధ వృద్ధులను అక్కున చేర్చుకొని అన్ని తానై సేవలు చేస్తూ ప్రస్తుతం 31 మంది అనాధ వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ వృద్ధాశ్రమం నిర్వహించడం చాలా ఆదర్శనీయమని నర్సయ్య గౌడ్ సేవలను రాష్ట్ర గవర్నర్ విశ్వదేవ్ వర్మ ప్రశంసించారు.గురువారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో 9వ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఫార్మేషన్ డే సందర్భంగా.. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమం నిర్వాహకులు, జాతీయ నంది అవార్డు గ్రహీత మల్లు గారి నర్సయ్య సార్ కు రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా “ సేవా రత్న” పురస్కారం ప్రధానం చేశారు. నర్సయ్య గౌడ్ సార్ విద్యార్థి జీవితం నుండి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగం వదులుకొని, తన జీవితాన్ని ఊపిరి పోసిన ఊరికే అంకితం చేసి గ్రామంలో దాదాపు 40ఏళ్లుగా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, గత 20 ఏళ్లుగా తన సొంత ఇంటిలో స్వచ్ఛందంగా ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం తీసుకోకుండా “మా అనాధ వృద్ధాశ్రమం” నడుపుతూ ఎందరో అభాగ్యులను అనాధ వృద్ధులకు ఆశ్రయం కల్పించి స్వయంగా తానే సేవలందిస్తున్న సేవలకు గుర్తింపుగాతెలంగాణ ఆల్ సీనియర్




సిటిజన్స్ అసోసియేషన్ ఫార్మషన్ డే సందర్భంగా. మల్లు గారి నర్సయ్య గౌడ్ సార్ కు” సేవా రత్న అవార్డు చే సత్కరించారు. ఈ జాతి సంపద అనాధ వృద్ధుల సదా సమాజంలో గౌరవంగా ఆనందంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే మానవ విలువలు పరిఢవిల్లుతాయని వృద్ధాప్యాన్ని గౌరవించాలి కానీ అవమానించకూడదని వయావృద్ధులను ఆదరించి అన్ని విధాలుగా అండగా ఉండి వారికి ఆనందాన్ని పంచాలని సేవా రత్న అవార్డు గ్రహీత మల్లు గారి నర్సయ్య గౌడ్ అన్నారు. ఈ అవార్డు పొందడం మా వృద్ధుల పెద్దల ఆశీర్వాదంగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రిటైర్డ్ హైకోర్టు జడ్జి బి చంద్రకుమార్, ఉమెన్ చిల్డ్రన్ డెవలప్మెంట్, సీనియర్ సిటిజన్, గవర్నమెంట్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ ఐఏఎస్, మాజీ ఎమ్మెల్సీలు, సుధాకర్ రెడ్డి, కోదండరాం, ప్రభాకర్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ , సీనియర్ ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ డైరెక్టర్ బి శైలజ, ప్రొఫెసర్ మాసనా చెన్నప్ప, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి నరసింహారావు, జనరల్ సెక్రెటరీ పిఎస్ఎన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నూతన పోటీ చేస్తున్న గ్రామ సర్పంచులకు వార్డ్ నెంబర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన ఎం పి డి ఓ..

**డిసెంబర్ 11, తెలుగు వెలుగు**

భీంగల్ మండల కేంద్రంలో గురువారంనాడు నూతన సర్పంచ్ వార్డ్ నెంబర్లు పోటీ చేస్తున్న నాయకులకు భీంగల్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ మెరీడియన్ ఫంక్షన్ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు 27 గ్రామాల్లో పోటీ చేస్తున్న సర్పంచులు వార్డ్ మెంబర్లు ఈ సదస్సుకి హాజరయ్యారు ముఖ్యఅతిథిగా భీమ్గల్ సిఐ భీంగల్ తాసిల్దార్ పాల్గొనడం జరిగింది.నూతన సర్పంచులకు వార్డ్ మెంబర్లకు ఎంపీడీవో ఎన్నికల ఒక నిబంధనలు వివరించారు పోటీ చేస్తున్న సర్పంచ్ ఖర్చు వివరాలు ఒక సర్పంచ్ పోటీ చేస్తున్న ఒక్క లక్ష 50 వేల రూపాయల కంటే ఎక్కువ పెట్టరాదని



ఎన్నికల నిబంధనలు ఉన్నాయని గుర్తు చేశారు పోటీ చేస్తున్న వార్డ్ నెంబర్ 30 వేల రూపాయల కంటే ఎక్కువ ఖర్చు పెట్టరాదని ఈ సదస్సు ద్వారా పోటీ చేస్తున్న నాయకులకు వివరించారు ఎన్నికల్లో ఖర్చుపెట్టిన ఎన్నికల అధికారికి ఎన్నికలు అయిన తర్వాత ఖర్చు వివరాలు అప్పగించాలని పోటీ చేస్తున్న నాయకులకు కోరారు.ప్రచారం కోసం వాడుకునే వాహనాలకు ముందస్తు పర్మిషన్ కంపల్సరీ అని ప్రొద్దున 10:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రచారం నిర్వహించని తెలియజేశారు 15 తారీకు నాడు మధ్యాహ్నం ఒంటిగంటకు ఎటువంటి ప్రచారం చేయరాదని చెప్పారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని చెప్పారు.భీమ్గల్ సీఐ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ల్యాండ్ ఆర్డర్ కి సంబంధించిన ఏ ఒక్కడు తప్పు చేసిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎటువంటి ఘర్షణకు తావు లేకుండా ఎన్నికలు సజావుగా జరుపుకోవాలని భీంగల్ సిఐ చెప్పారు.మద్యం గాని డబ్బులు గానీ ఓటర్లకు పంచకూడదని ఒకవేళ తెలిస్తే కేసు పెడతామని హెచ్చరించారు గ్రామ నాయకులు ప్రజలు అధికారులని సహకరించాలని భీంగల్ సిఐ కోరడం జరిగింది.

# కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాల కోసం

- తెలంగాణ రైల్వే జేఏసీ మరో ఉద్యమానికి శ్రీకారం

**డిసెంబర్ 11, తెలుగు వెలుగు**

కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో పత్రికా విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. కోచ్ ఫ్యాక్టరీ కోసం భూములు కోల్పోయిన భూస్వాములు, వరంగల్ ఉమ్మడి జిల్లా, తెలంగాణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పోరాట కార్యక్రమాలను నిర్ణయించే దిశగా ఈ సమావేశం ఏర్పాటైంది. సమావేశంలో జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ “కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం మనం చేసిన పోరాటం ఫలించింది. కానీ ఇప్పుడు స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం అత్యవసరం. మీడియా సూచనలతో ఒక ఏజెండా రూపొందించాం. మరో నాలుగు ఐదు రోజులలో మేధావులతో మరో సమావేశం నిర్వహించి ఉద్యమ కార్యక్రమాల తేదీలను ఖరారు చేస్తాం,” అని తెలిపారు.

“ఉద్యోగాలు ఇవ్వకపోతే తీవ్ర పోరాటం” జేఏసీ హెచ్చరికజేఏసీ వైస్‌చైర్మన్ పాక వేదప్రకాశ్ మాట్లాడుతూ “కోచ్ ఫ్యాక్టరీ కోసం నిరాహార దీక్షలు చేసి అరెస్టులు కూడా ఎదుర్కొన్నాం. ఇప్పుడు స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకపోతే తీవ్ర పోరాటం తప్పదు. ప్రజాప్రతినిధులను కూడా ప్రశ్నించాల్సి వస్తుంది,” అని అన్నారు. రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు గుజ్జుపు సుధాకర్ రావు, కె. సంగమయ్య మాట్లాడుతూ, ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావడానికి జేఏసీ ఏ నిర్ణయం తీసుకున్నా తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కోచ్ ఫ్యాక్టరీకి నామకరణ ప్రతిపాదన ఈనాడు రిపోర్టర్ డి. రవీందర్ మాట్లాడుతూ కోచ్ ఫ్యాక్టరీకి “శ్రీ శ్రీ శ్రీ శ్రీ తారామలింగేశ్వర రైల్వే కోచ్ ఫ్యాక్టరీ” అనే పేరు పెట్టాలని సూచించారు. మీడియా పూర్తి సహకారం కాజీపేట మీడియా పాయింట్ అధ్యక్షులు బి. రాజేందర్ మాట్లాడుతూ “స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే మరో ఉద్యమం తప్పదు. ప్రజా ప్రతినిధులకు కూడా ఈ అంశంపై అవగాహన కల్పించాలి. మీడియా మీతో కలిసి పనిచేస్తుంది,” అని తెలిపారు. ఆంధ్రజ్యోతి రిపోర్టర్ రవీందర్ మాట్లాడుతూ “గతంలో కోచ్



ఫ్యాక్టరీ కోసం జరిగిన ఉద్యమానికి మీడియా రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రాధాన్యం ఇచ్చింది. ఈసారి కూడా పూర్తి సహకారం అందిస్తాం,” అని చెప్పారు. 45 ఏళ్ల పోరాటం తీరనున్న రోజు దగ్గరలోనే ప్రొఫెసర్ వెంకటనారాయణ కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ “కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటం కొత్తది కాదు. ఇది 45 ఏళ్ల నిరంతర డిమాండ్. గతంలో ప్రారంభమైన ఈ ప్రయాణం ఇప్పుడు నిజం అవుతోంది. కానీ స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడంలో ప్రభుత్వం స్పష్టత చూపడం లేదు. కాబట్టి మరో ఉద్యమంతో ఒత్తిడి తీసుకురావాలి,” అని అన్నారు. సమావేశంలో పాల్గొన్న వారు పత్రిక మీడియా ప్రతినిధులు సాక్షి, ఆంధ్రజ్యోతి, ఈనాడు, మహా టీవీ, బిగ్ టీవీ, ఎస్6 టీవీ, టుడే ఫ్రీడమ్, టీజీ పవర్, ప్రజాతంత్ర, టి ముచ్చట్లు తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. రైల్వే జేఏసీ నాయకులు దేవులపల్లి రాఘవేందర్, పాక వేదప్రకాశ్, గుజ్జుపు సుధాకర్ రావు, కె. సంగమయ్య తదితరులు. భూ నిర్వాసితులు అయోధ్యపురం, ఇలాసాగారం గ్రామాలకు చెందిన భూస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.దేవులపల్లి రాఘవేందర్ కన్వీనర్, తెలంగాణ రైల్వే జేఏసీ

# బైరాన్ పల్లి, సిద్ధాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల ప్రచారం చేసిన ఎమ్మెల్యే నాగరాజు







**రాచకొండ మీడియా చీఫ్ బ్యూరో, డిసెంబర్ 11**
హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని బైరాన్ పల్లి, సిద్ధాపూర్,గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు కల్లెబోయిన కుమారస్వామి, మంద రాజు మరియు వార్డ్ మెంబర్ల గెలుపు కోసం నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు విచ్చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజుని గ్రామంలోని మహిళామణులు సంప్రదాయ కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు సర్పంచ్ అభ్యర్థులను మరియు వార్డు సభ్యులతో కలిసి ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థుల గెలిపించాలని ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపుతుందని తెలిపారు. గత ప్రభుత్వ 10ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిందని అన్నారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తుందని తెలిపారు..

బైరాన్పల్లి గ్రామ అభివృద్ధి నా వంతు సహాయ సహకారాలు అందిస్తా...

బైరాన్ పల్లి సర్పంచ్ గా కల్లెబోయిన కుమారస్వామి గారి గెలిపితే గ్రామ మహిళా సంఘ భవనం, రైతులకు పంట పొలాలకు రోడ్లు, పోచమ్మ దేవాలయం, అంబేడ్కర్ విగ్రహం, జిమ్ సెంటర్ గ్రామ సమస్యలు అన్నింటినీ పరిష్కారం అలాగే గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు 24 ఇండ్లు ఇచ్చాము సర్పంచ్ నీ గెలిపితే మరొక 30 ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తా ఇప్పటికే గ్రామానికి నా %ాణఖీ% నిధుల నుంచి 30 లక్షలు కేటాయించాను. రేషన్ కార్డులు, 18 సం. నుంచి పండు ముసలి వరకు ఇందిరమ్మ చీరలు, గ్రామాల్లో నూతన పింఛన్లు, మహిళమణులకు తర్వలోనే 2500, గత ప్రభుత్వం ఒక డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వలేదు కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి దయచేసి ప్రతి ఒక్కరూ కళ్లబోయిన కుమారస్వామి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సిద్దాపూర్ గ్రామ అభివృద్ధికి ఎల్లావేళ కృషి చేస్తా...

సిద్దాపూర్ గ్రామ సర్పంచ్ గా మంద రాజు ను భారీ మెజారిటీతో గెలిపించండి. నా చిన్న కొడుకు లాంటి వాడు కష్టపడే వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి పేదవాడు మీ గ్రామాన్ని మంచి చేసే వ్యక్తి గ్రామ ప్రజలందరూ గమనించి రాజు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలను కోటి మందిని కోటేశ్వరీరాలుగా తీర్చిద్దేందుకు కృషి చేసేందుకు మహిళలకు పెట్రోల్ బంక్, సోలార్ పవర్, బస్సులు, వడ్డీలేని రుణాలు ఇచ్చిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ గ్రామానికి ఇప్పటికే 24 ఇండ్లు ఇచ్చా రేపు రాజును గెలిపించండి మరొక 30 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తా ఇందిరమ్మ ఇల్లు అనేది నిరంతర ప్రకియ అలాగే గ్రామంలో అన్ని సమస్యలను ఒకటి ఒకటిగా పూర్తి చేస్తాఅని అని మంద రాజు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు..

అర్వపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నికైన అంబాల ప్రభాకర్ ను శాలువాతో సత్కారం

అర్వపల్లి గ్రామ సర్పంచ్ గా అంబాల ప్రభాకర్ గారిని ఏకగ్రీవంగా చేసిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ వార్డు మెంబర్లను కూడా భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఇందిరమ్మ చీరలు 18 సం. నుంచి పండు ముసలి వరకు ఇందిరమ్మ చీరలు, గ్రామాల్లో నూతన పింఛన్లు, మహిళమణులకు తర్వలోనే 2500, గత ప్రభుత్వం ఒక డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వలేదు కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

» కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి





**రాచకొండ మీడియా చీఫ్ బ్యూరో, డిసెంబర్ 11**
కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి తాను బాధ్యత తీసుకుంటానని స్టేషన్ఘన్పూర్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం వేలేరు, ధర్మసాగర్ మండలాలలోని ముప్పారం, వేలేరు, పీచర, సోడాషపల్లి, మల్లికుదుర్ల, జానకిపురం గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలలో అభివృద్ధి జరగాలన్న, గ్రామానికి నిధులు రావాలన్నా ప్రభుత్వ సహకారం కావాలి. ఎంపీ, ఎమ్మెల్యే సహకారం కావాలని తెలిపారు. ప్రభుత్వ సహకారం లేకుండా ఎమ్మెల్యే సహకారం లేకుండా గ్రామంలో ఏ పని చేయలేమని గ్రామంలో అభివృద్ధి జరగాలి అంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. ఒకవేళ మనము ఎవరి మాటలో విని మోసపోయి వేరే పార్టీకి ఓటేస్తే నష్టపోతామని మన గ్రామం ఆగమైతుందని తెలిపారు. ఎందుకంటే వేరే పార్టీ నుంచి గెలిచిన అభ్యర్థి ప్రభుత్వం దగ్గరికి పోలేడు, ఎంపీ దగ్గరికి పోలేడు, నా దగ్గర కూడా రాలేడని అప్పుడు నిధులు ఎట్లు వస్తాయని అడిగారు. గతంలో ఇక్కడ ఒక ఎమ్మెల్సీ ఉండే గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉండే కాబట్టి కొన్ని నిధులు తెచ్చాడు కానీ ఇప్పుడు కేసీఆర్ లేడు, టిఆర్ఎస్ ప్రభుత్వం లేదని అన్నారు. ఆయన ఇప్పుడు ఎమ్మెల్సీ కాదు అక్కడెక్కడో వేరే దగ్గర ఎమ్మెల్యేగా ఉన్నాడని నేను అది చేస్తా ఇది చేస్తా అంటే ఇక్కడ ఏమి చేయలేడని ఒక ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదు ఒక ఐదు లక్షల రూపాయల సిసి రోడ్ కూడా ఇవ్వలేదని తెలిపారు. ఈ మాట ఎందుకు అంటున్నాను అంటే జనగామ ఎమ్మెల్యే గారికి వచ్చే నిధులు జనగామలోనే ఖర్చు చేయాలి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కూడా తనకొచ్చిన నిధులను స్టేషన్ ఘనపూర్ లోనే ఖర్చు చేయాలని తెలిపారు. మనం తొందరపడి వేరే అతనికి ఓటు వేస్తే మన ఊరు ఆగం అవుతుందని అదే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిస్తే మన ఊరు బాగుపడుతుందని అన్నారు. ఊరును ఆగం చేసుకుందామా, ఊరును బాగు చేసుకుందామా అనే విషయాన్నీ ఆలోచించాలని కోరారు. మొన్న కేసీఆర్ బిడ్డ కవిత ఒక ప్రకటన చేసిందని కెసిఆర్ చుట్టూ కొరివి దయ్యాలు చేరాయని ఆ కోరివి దయ్యాల వల్లే కేసీఆర్ బయటికి రాలేకపోతున్నాడని, ఆ కొరివి దయ్యాలే మా కుటుంబంలో చిచ్చు పెట్టాయని ఆరోపించారు. అందుకే మేము కలిసి పనిచేయాలేని పరిస్థితి వచ్చిందని అంటుందని తెలిపారు. ఆ కవితమ్మ చెప్పిన కొరివి దయ్యాలు ఎవరో తెలుసా? ఒక కొరివి దయ్యం మన ఊరిదే అని అన్నాడు. తెల్లారి లేస్తే అక్కడే ఉంటదని, ఆ కేసీఆర్ చెవులు కొరుకుతూ ఉంటుందని అన్నారు. కేసీఆర్ పేరు చెప్పుకొని యూనివర్సిటీలు, కాలేజీలు పెట్టి కోట్ల రూపాయల ఆస్తులు కూడా పెట్టుకున్నాడని ఆరోపించారు. కానీ ఒకరి మీద ఒకరికి చెప్పి అన్నా చెల్లెలు, బావ మరదలు, తండ్రి బిడ్డ కలిసి ఉండకుండా ఆ ఇంట్లో కుంపటి పెట్టి ఈయన మాత్రం బ్రహ్మాండంగా రాజ్యమేలుతున్నాడని విమర్శించారు. ఇప్పుడు ఇక్కడకు వచ్చి నీతిమంతుడిలా మాట్లాడుతున్నాడని, మండలం నేనే తెచ్చిన, గండి రామారం రిజర్వాయర్ నేనే తెచ్చిన అంటున్నాడని అలాంటప్పుడు మండల కేంద్రంలో మండల కాంప్లెక్స్ నిర్మాణం ఎందుకు కాలేదు....? గండి రామారం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి వేలేరు మండలంలోని అన్ని గ్రామాలకు నీళ్లు ఎందుకు ఇవ్వలేదని...? కేవలం మీ పంట పొలాలకు ఉపయోగపడే పనులు మాత్రమే ఎందుకు చేయించుకున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ఆరు నెలల లోపల గండి రామారం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి మీకు సాగునీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.

ఇలాంటి అక్రమార్కులు, అవినీతిపరులు చాలా పెద్దోళ్ళమని మాట్లాడుతుంటారని అలాంటి అక్రమార్కులతో దుర్మార్గులతో కొరివి దయ్యాలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తొందరపడి నిర్ణయం తీసుకోవద్దని ఎవరితో పని జరుగుతదో, ఎవరైతే నిధులు తీసుకురాగలుగుతారో ఎవరైతే ప్రజలకు అందుబాటులో ఉండి నిజాయితీగా పని చేస్తారో వాళ్లకు మనం ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. రోడ్లు కావాలన్నా, గండిరామారం ఎత్తిపోతల పథకం పనులు పూర్తయి గ్రామానికి గోదావరి నీళ్లు రావాలన్న, ఇక్కడ ఏ పని కావాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం కావాలని అందుకే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని, వేరే వాళ్లకు ఓటేస్తే నష్టపోతామనే విషయాన్ని గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప డిఫెన్స్ కళాశాల విద్యార్థి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు ఎంపిక



హనుమకొండ ములుగు రోడ్డులో గల రామప్ప డిఫెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థి, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పూర్తి చేసిన భూపాలపల్లికి చెందిన పెద్దల అరుణ్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కి ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ఐలీ కర్ణాకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో జరిగిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు సెలక్షన్స్ లో%ఎ%మొదటి దశలో ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇందులో ఇంగ్లీష్, గణితం, ఫిజిక్స్, రీజనింగ్‌లో బహుళైచ్చిక ప్రశ్నలు ఉంటాయని ఇంగ్లీష్ పేపర్ మినహా, ఈ పరీక్ష ద్విభాషా పద్ధతిలో (ఇంగ్లీష్, హిందీ) ఉంటుందని, తదుపరి దశకు వెళ్లడానికి అభ్యర్థులు కట్-ఆఫ్ మార్కులను సాధించాలని తెలిపారు.రెండవ దశలో శారీరక సామర్థ్య పరీక్ష (పీఎఫ్టీ), అనుకూలత పరీక్ష,

రాత పరీక్షలో షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులను రెండవ దశకు పిలుస్తారని,ఇందులో శారీరక సామర్థ్య పరీక్ష , శారీరక కొలతల పరీక్ష, పత్రాల ధృవీకరణ, అనుకూలత పరీక్షలు ఉంటాయని, ఈ పరీక్షలు అభ్యర్థి శారీరక ఓర్పు, సైనిక జీవితానికి అనుకూలత, పత్రాల ప్రామాణికతను అంచనా వేస్తాయని తెలిపారు.

దశ 3లో వైద్య పరీక్ష

శారీరక, అనుకూలత పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు వైమానిక దళ వైద్య బృందం ద్వారా సమగ్ర వైద్య పరీక్ష నిర్వహిస్తారని,వైద్య ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నవారిని మాత్రమే తుది ఎంపిక కోసం పరిగణిస్తారని,

ఈ సెలక్షన్ లోని అన్ని రౌండును పూర్తి చేసుకున్న తర్వాత ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫర్ లెటర్ రావడం జరిగిందని,ఈ సందర్భంగా పెద్దాల అరుణ్ అభినందిస్తూ గతంలో జరిగిన ఆర్మీ సెలక్షన్స్ లో 12 మంది విద్యార్థులు ఎంపికైన విషయం గుర్తు చేస్తూ ఈ విజయం మిగతా విద్యార్థులకు ప్రేరణ కావాలని ఆకాంక్షించారు. కాగా గతంలో రామప్ప కళాశాల ద్వారానే ఇంటర్మీడియట్ పూర్తిచేసిన అరుణ్ యొక్క సోదరి పెద్దాల అఖిల ఇంటర్మీడియట్ విద్యతో పాటు సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని సంపాదించి ఈ సంవత్సరంలోనే దేశంలోనే ప్రముఖ విద్యాసంస్థ బిట్స్ పిలాని నుండి ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ తేజస్వి, వైస్ ప్రిన్సిపల్ తిరుపతి, ఫిజికల్ కోచ్ కమల్ అకాడమిక్ కోఆర్డినేటర్ వినోద్ జోనల్ మేనేజర్ పూర్ణచందర్, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.

# వరంగల్‌లో ఇంధన ప్రాజెక్టుల పురోగతిపై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**రాచకొండ మీడియా చీఫ్ జీరో, డిసెంబర్ 11**
వరంగల్ ప్రాంతంలో ఇంధన వనరుల అభివృద్ధి, ప్రజలకు అందుబాటులో ఉండే ఇంధన సదుపాయాల మెరుగుదలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో పలు కీలక ప్రశ్నలు లేవనెత్తారు. ప్రధానంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రాంతంలో సీఎన్‌జీ (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) స్టేషన్ల ఏర్పాటు, వాటి ప్రస్తుత స్థితి, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరణను కోరారు. సీఎన్‌జీ వాహనాలు పెరుగుతున్న నేపథ్యంలో, వరంగల్ నగరంతో పాటు పరిసర పట్టణాల్లో కూడా ఈ సేవలు వేగంగా పెరగాల్సిన అవసరం ఉందని ఎంపీ స్పష్టం చేశారు.అలాగే ఎల్పీజీ సబ్సిడీల పంపిణీ, లబ్ధిదారులకు సబ్సిడీలు నిరంతరంగా చేరుతున్నాయా, డైరెక్ట్‌బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) వ్యవస్థలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అనే అంశాలపై ఎంపీ స్పష్టత కోరారు. పేద కుటుంబాలకు ఎల్పీజీ కనెక్షన్లు, రిఫిల్లులపై సబ్సిడీ కీలకమని, ఏ చిన్న అంతరాయం జరిగినా అది ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్న విషయాన్ని ప్రధానం చేశారు.ఇంధన భద్రతకు సంబంధించి, చమురు, సహజ వాయువు అన్వేషణ పురోగతి, వరంగల్ జిల్లాలో ఏవైనా సర్వేలు జరుగుతున్నాయా, భవిష్యత్ ప్రణాళికలు ఏంటన్న దానిపై కూడా కేంద్రం వివరణ ఇవ్వాలని డాక్టర్ కడియం కావ్య కోరారు. అదే విధంగా, పునరుత్పాదక శక్తి రంగంలో వరంగల్ కీలకంగా ఎదగాలంటే ఎలక్ట్రికల్ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ప్రగతిలో ఉన్న సౌర ప్రాజెక్టుల స్థితి, కొత్త ప్రతిపాదనలు, వాటి అమలు వేగంపై వివరాలు వెల్లడించాలని కోరారు. వరంగల్ అభివృద్ధి కోసం ఆధునిక ఇంధన మౌలిక వసతులు అత్యంత కీలకమని, ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన ఇంధనం అందాలంటే కేంద్రం మరింత దృష్టి పెట్టాలని ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో కోరారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి లోక్‌సభలో సమాధానమిచ్చారు. 2018 లో మెఘా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థకు వరంగల్%-%జంగావ్%-%భూపాలపల్లి%-%మహబూబాబాద్ జియోగ్రాఫికల్ ఏరియా కేటాయించబడింది. 2028 నాటికి 12 సీజీఎన్‌జీ స్టేషన్లు ఏర్పాటు చేయాలి. ఇందులో ఇప్పటి వరకు 10 స్టేషన్లు పనిచేస్తున్నాయి. లక్ష్యానికి మించి పురోగతి సాధించారని మంత్రి తెలిపారు. పీఎం ఉజ్వల యోజన కింద దేశవ్యాప్తంగా 10.33 కోట్ల లబ్ధిదారులు ఉండగా, వరంగల్ జిల్లాలో 0.42 లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని చెప్పారు. పేద కుటుంబాలకు సిలిండర్‌పై 2025%-%26లో 9 రిఫిల్లుల వరకు రూ.300 సబ్సిడీ ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. చమురు అన్వేషణ విషయాని కొచ్చేసరికితెలంగాణలో ప్రస్తుతం ఎటువంటి ఓ ఏ ఎల్ పి బ్లాక్‌లు లేవని, కడప బేసిన్‌లో ఉన్న ఓఎన్‌జీసీ బ్లాక్ వరంగల్‌కు 350 కి.మీ దూరంలో ఉందని చెప్పారు. పునరుత్పాదక శక్తిలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ముఖ్య పాత్ర పోషిస్తోందని మంత్రి పేర్కొన్నారు. రూఫ్‌టాప్ సౌరశక్తి కింద వరంగల్‌లో డిసెంబర్ 9, 2025 వరకు 596 సౌర ప్యానెల్ వ్యవస్థలు అమర్చినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా బయోఫ్యూయెల్, సౌరశక్తి, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వేగంగా విస్తరిస్తున్నాయని అన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ సిపి



**రాచకొండ మీడియా చీఫ్ బ్యూరో, డిసెంబర్ 11**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గురువారం జరుగుతున్న గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలకు సంబంధించి పలు గ్రామపంచాయతీలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ నమలికొండ, జఫర్ ఘడ్, ఇల్లందు, పర్వతగిరి, కల్లెద, వడ్లకొండ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాటతో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరుతెన్నుల లపై పోలీసు కమిషనర్ అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కమిషనర్ అధికారులకు పలు సూచన సలహాలు అందజేశారు. సీపీ వెంట డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, ఏసీపీ వెంకటేష్, నర్సయ్య, నాగయ్య తో పాటు స్థానిక ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం కేసులో టిడిపి నేత అరెస్ట్

**రాచకొండ మీడియా రాయచోటి,డిసెంబర్11**
అన్నమయ్య జిల్లా ములకలచెరువులో బయటపడ్డ నకిలీ మద్యం తయారీ కేసులో టిడిపి నేత జయచంద్రారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఆయన్ను బెంగళూరులో ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూరు నుంచి రోడ్డు మార్గంలో తంబలపల్లి కోర్టుకు తీసుకు వస్తున్నారు. నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌రావుకు జయచంద్రారెడ్డి ఆర్థిక సహకారం, అండదండలు అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటివరకు 31 మంది నిందితులను అరెస్ట్ చేయగా.. జయచంద్రారెడ్డి అరెస్ట్‌తో ఆ సంఖ్య 32కి చేరింది.

# లోక్‌సభలో ఈ- సిగరెట్ దుమారం

పార్లమెంట్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎంపీ.. సభా పరిసరాల్లోనే ఈ-సిగరేట్ తాగినట్లు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. లోక్‌సభలో ఆయన ఈ విషయాన్ని స్పీకర్ ఓం బిర్లా ముందు ప్రస్తావించారు. అయితే ఆ ఈ-సిగరేట్ తాగిన వ్యక్తిపై చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ బిర్లా పేర్కొన్నారు. ఇలా ఎవరు చేసినా సహించేది లేదన్నారు. ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రశ్నోత్తరాల సమయంలో సప్లిమెంటరీ అడిగిన సమయంలో బీజేపీ ఎంపీ ఆ విషయాన్ని గుర్తు చేశారు. సభలో ఈ-సిగరెట్లకు అనుమతి ఉందా అని ఎంపీ అనురాగ్.. స్పీకర్ బిర్లాను అడిగారు. లేదు అని ఆయన సమాధానం ఇచ్చారు. అయితే గత కొన్ని రోజుల నుంచి టీఎంసీ ఎంపీ సభలో ఈ-సిగరేట్ తాగుతున్నట్లు ఎంపీ ఠాకూర్ ఆరోపించారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456